www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -135 బుధవారం 13 ఆగస్టు 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## ఏపీకి సెమీ కండక్టర్ పరిశ్రమ...

- కేంద్రం నిర్ణయంపై సీఎం చంద్రబాబు హర్షం
- ఆంధ్రప్రదేశ్‌కు సెమీ కండక్టర్ యూనిట్ కేటాయించిన కేంద్రం
- కేంద్ర కేబినెట్ నిర్ణయం ఆమోదం
- ఏర్పాటు చేయనున్న దక్షిణ కొరియాకు చెందిన అపాక్ట్ కంపెనీ
- రూ. 468 కోట్ల భారీ పెట్టుబడితో ప్లాంట్ నిర్మాణం
- కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ఫోన్ చేసి ధన్యవాదాలు తెలిపిన సీఎం
- మొబైల్స్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల కోసం చిప్స్ ఉత్పత్తి



6లో.

## జస్టిస్‌వర్మపై అభిశంసనకు లోక్ సభలో శ్రీకారం

- అలహాబాద్ హైకోర్టు జడ్జి యశ్వంత్ వర్మపై అభిశంసన ప్రక్రియ
- లోక్‌సభలో తీర్మానాన్ని చదివి వినిపించిన స్పీకర్ ఓం బిర్లా
- జడ్జి నివాసంలో కాలిపోయిన కరెన్సీ దొరకడమే ప్రధాన ఆరోపణ
- విచారణకు సుప్రీంకోర్టు జడ్జి నేతృత్వంలో త్రిసభ్య కమిటీ ఏర్పాటు
- భారత చరిత్రలో ఒక సిట్టింగ్ జడ్జిపై అభిశంసన ఇది మూడోసారి
- లోక్‌సభ, రాజ్యసభలకు చెందిన 209 మంది ఎంపీల మద్దతు



## ఓరుగల్లు ఒణికింది



## నీట మునిగిన వరంగల్ జంటనగరాలు

- మత్తడి పోస్తున్న పలు గ్రామాల చెరువులు
- పొంగి ప్రవహిస్తున్న ఆకేరు వాగు
- తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు
- ఉరుములు,మెరుపులతో వానలు పడతాయ్
- ప్రజలు అసవరమైతే తప్ప బయటకు రావద్దు
- సాగర్ 16 క్రస్ట్ గేట్లుఎత్తి నీటి విడుదల



హైదరాబాద్,**ఆగస్టు12ప్రజావినికిడి,** తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్, అరెంజ్ అలర్టులు జారీ చేసింది. అయితే మరోసారి వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. ఈ మేరకు ప్రజలందరూ.. అప్రమత్తంగా ఉండాలని సూచిస్తుంది. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడే ఛాన్స్ ఉందని ప్రజలు అనవసరంగా బయటకు రావొద్దని పేర్కొంది. వర్షం పడే సమయంలో చెట్ల కింద కూడా ఉండకూడదని హెచ్చరిస్తుంది. ప్రయాణాలు మానుకోవాలని, లేని పక్షంలో వాయిదా వేసుకోవాలని తెలుపుతుంది. **మిగతాది 2లో...**



## వాణిజ్య ఒప్పందంపై చర్చలు కొనసాగుతున్నాయి

- ట్రంప్ అధిక సుంకాలు.. అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై కేంద్రం కీలక ప్రకటన
- ఆగస్టు 7 నుంచి కొన్ని భారత వస్తువులపై 25 శాతం సుంకం విధింపు
- ఆగస్టు 27 నుంచి మరికొన్నింటిపై అదనంగా మరో 25 శాతం సుంకం
- అమెరికా చర్యలు అన్యాయమైనవని, అహేతుకమైనవని పేర్కొన్న భారత్
- ఫార్మా, ఎలక్ట్రానిక్స్ రంగాలకు ప్రస్తుతానికి సుంకాల నుంచి మినహాయింపు

2లో.

## కృష్ణమ్మ పరవళ్లు,,!

- శ్రీశైలం జలాశయం కు మళ్లీ పెరిగిన వరద ఉధృతి
- ముచ్చటగా మూడోసారి 4 రేడియల్ క్రస్ట్ గేట్లు ఎత్తిన వైనం..
- 2.02 లక్షల క్యూసెక్కులు దిగువకు విడుదల

**నంద్యాల ఆగస్టు12ప్రజావినికిడి,**ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలు, వరదల కారణంగా కృష్ణమ్మ ఉప్పొంగిపోతోంది. ఎగువన ఉన్న జలాశయాల నుంచి భారీగా నీటిని విడుదల చేయడంతో శ్రీశైలం జలాశయంలోకి వరద ప్రవాహం వేగంగా చేరుతోంది. ఈ నేపథ్యంలో అధికారులు రేడియల్ క్రస్ట్ గేట్లను ఎత్తి, నాగార్జునసాగర్ వైపు నీటిని విడుదల చేశారు. **మిగతాది 2లో...**



## అప్రమత్తంగా ఉండాలి

- తెలంగాణకు భారీ వర్ష సూచనతో అప్రమత్తం
- 72 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశం
- కరెంట్, మంచినీటి ఇబ్బంది రాకుండా చర్యలు
- ఉద్యోగులకు మూడురోజుల పాటు సెలవులు రద్దు
- అధికారులు, కలెక్టర్లతో సిఎం రేవంత సమీక్ష



హైదరాబాద్,**ఆగస్టు12(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణలో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. అధికారులు, జిల్లా కలెక్టర్లు, మంత్రులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మూడు రోజుల పాటు అధికారులు, మిగతాది 2లో...




## ఖజానా జువెలర్స్ లో దొంగల బీభత్సం...

- సిబ్బందిపై కాల్పులు
- ఆరుగురు సభ్యుల దొంగల ముఠా దాడి
- అసిస్టెంట్ మేనేజర్ పై కాల్పులు
- దొంగల కోసం గాలిస్తున్న 10 పోలీసు బృందాలు

2లో.

## భారీగా రహదారుల నిర్మాణం

**వారసత్వంగా రూ.45 వేల కోట్ల బకాయిలు : ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

**హైదరాబాద్ఆగస్టు12ప్రజావినికిడి,** రాష్ట్రంలో హ్యామ్ ప్రాజెక్టు కింద భారీగా రహదారుల నిర్మాణం చేపట్టనున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. గత ప్రభుత్వం అభివద్ధి పనుల బకాయిల పేర రూ.45,000 కోట్లను వారసత్వంగా ఇచ్చి వెళ్ళిందని విమర్శించారు. తెలంగాణ రైజింగ్‌లో కాంట్రాక్టర్లు భాగస్వాములు కావాలనీ, హ్యామ్ రోడ్డు పనుల్లో చిన్న కాంట్రాక్టర్లకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో మంగళవారం హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ రోడ్ షోకు మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీతక్క, ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



రహదారులు నాగరికతకు చిహ్నాలు, రహదారులు అభివద్ధి జరిగితే మారుమూల ప్రాంతాల నుంచి ఎక్కడికైనా ఉత్పత్తైన వస్తువులను సులువుగా తరలించవచ్చని అన్నారు. రహదారుల నిర్మాణంతో పరిశ్రమలు పెరిగి తద్వారా మన రాష్ట్ర యువతకు ఉపాధి, ఆదాయం సమకూరుతుందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం సంక్షేమ కార్యక్రమాలే కాదు తెలంగాణ రైజింగ్‌లో భాగంగా మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, విద్య, వైద్య రంగాలను ముందుకు తీసుకు వెళు తుందని తెలిపారు. **మిగతాది 2లో...**

## బండి సంజయ్‌కి కేటీఆర్ లీగల్ నోటీసులు..!

- ఫోన్ ట్యాపింగ్ కేసులో తనపై నిరాధార ఆరోపణలు చేశారన్న కేటీఆర్
- బాధ్యతారహితంగా మాట్లాడారని ఆగ్రహం
- బండి సంజయ్ వెంటనే క్షమాపణలు చెప్పాలని కేటీఆర్ డిమాండ్



2లో.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఖజానా జువెలర్స్ లో దొంగల బీభత్సం...

హైదరాబాద్ **ఆగస్టు12ప్రజావినికిడి,**

హైదరాబాద్ శివారు చందానగర్ లో దొంగలు రెచ్చిపోయారు. చందానగర్ లోని ప్రముఖ నగల దుకాణం ఖజానా జువెలర్స్ లో దొంగలు దోపిడీకి యత్నించారు. దొంగతనానికి పాల్పడుతున్న సమయంలో అడ్డుకున్న సిబ్బందిపై దాడి చేయడమే కాకుండా, కాల్పులు కూడా జరిపారు. ఈ కాల్పుల్లో సిబ్బందికి గాయాలయ్యాయి. వెంటనే పోలీసులు రంగప్రవేశం చేయడంతో దొంగలు పారిపోయారు.పరారైన దొంగల కోసం పోలీసులు గాలిస్తున్నారు. గాయపడిన వారిని చికిత్స కోసం సమీప ఆసుపత్రికి తరలించారు. దొంగలు తొలుత ఖజానా జువెలర్స్ గేట్ వద్ద ఉన్న సిబ్బందిని గాయపరిచి లోపలకు ప్రవేశించారు. ఆ తర్వాత షాపు లోపల ఎదురు తిరిగిన సిబ్బందిపై కాల్పులు జరిపారు. లాకర్ కీ ఇవ్వడానికి నిరాకరించిన అసిస్టెంట్ మేనేజర్ సతీశ్ పై కాల్పులు జరిపారు. దీంతో ఆయన కాలులోకి ఒక బుల్లెట్ దూసుకెళ్లింది.షాపు లోపల నగలు ఉన్న స్టాల్స్ ను పగులగొట్టారు. తుపాకీతో సీసీ కెమెరాలను ధ్వంసం చేశారు. ఈ దొంగల ముఠాలో మొత్తం ఆరుగురు సభ్యులు ఉన్నట్టు సమాచారం. దొంగలు దొరికిన కాడికి దోచుకుని పరారయ్యారు. ఎక్కువగా వెండి వస్తువులు చోరీకి గురైనట్టు సమాచారం. దొంగలు జహీరాబాద్ వైపు పారిపోగా... జిల్లా సరిహద్దు పోలీసులను అధికారులు అప్రమత్తం చేశారు. పరారైన దుండగుల కోసం 10 ప్రత్యేక బృందాలతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ఘటనతో చందానగర్ లో భయానక వాతావరణం నెలకొంది.

# కృష్ణమ్మ పరవళ్లు..!

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. ఎగువన ఉన్న జలాశయాల నుంచి భారీగా వరద విడుదల చేస్తున్న నేపథ్యంలో శ్రీశైలం జలాశయంకు భారీగా వరద వచ్చి చేరుతుంది. అధికంగా శ్రీశైలం జలాశయం లోకి 1,89,014 క్యూసెక్కుల నీరు రావడంతో మంగళవారం ఉదయం 8 గంటలకు నాలుగు రేడియల్ ట్రస్ట్ గేట్ల ను పది అడుగుల మేర ఎత్తి నాగార్జునసాగర్ కు క్రిందకి నీరు వదిలారు. జూరాల, సుంకేశుల బ్యారేజ్‌ల నుంచి శ్రీశైలం ప్రాజెక్టులోకి 1,89,014 క్యూసెక్కులు చేరుతుండగా.. విద్యుదుత్పత్తి ద్వారా ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు 65,689 క్యూసెక్కులను దిగువన సాగర్‌కు విడుదల చేస్తున్నారు.
మహారాష్ట్ర, కర్ణాటక లలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మలప్రభ, ఘటప్రభలలో వరద పోటెత్తుతోంది. దాంతో ఆల్మట్టి, నారాయణపూర్ డ్యామ్‌లలోకి వరద ఉధృతి పెరిగింది. శ్రీశైల జలాశయంలో అధికారులు తెలిపిన లెక్కల వివరాల ప్రకారం.. పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం జలాశయంలో 882.60 అడుగులున్నాయి. జలాశయంలో నీటి సామర్థ్యం 215.8070 టీఎంసీలు కాగా, ప్రస్తుతం జలాశయంలో నీటి సామర్థ్యం 202.5056 టీఎంసీలుగా నమోదైంది. విద్యుత్ ఉత్పత్తి కి కుడి ఎడమల నుంచి 65,689 క్యూసెక్కుల నీటిని సాగర్ కు విడుదల చేస్తున్నారు.ఏపీ జల విద్యుత్ కోసం 30,374 క్యూసెక్కుల నీటిని వాడుతుండగా, తెలంగాణ ప్రాంతం నుంచి 35,315 క్యూసెక్కుల నీటిని జల విద్యుత్ కోసం వినియోగిస్తున్నారు. గత నెల 4వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీశైలం నుంచి 4గేట్లను పైకి ఎత్తి కిందకి నీరు విడుదల చేశారు. తిరిగి రెండవసారి జులై 20వ తారీకున గేట్లు ఎత్తి కిందకి నీరు వదిలారు. ముచ్చటగా మూడోసారి ఆగస్టు (%ూబస్త్రబర్%) నెలలో 12వ తేదీన నాలుగు రేడియల్ క్రస్ట్ గేట్లను పది అడుగుల మేర ఎత్తి సాగర్ కు నీరు వదిలారు.
ప్రస్తుతం శ్రీశైలం జలాశయం కు ఇన్ ఫ్లో 1,89,014 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. ఇందులో జూరాల ప్రాజెక్టు (%జీబత్థీఖ్రీఖ ౌతీశీయవష్%) నుంచి 28,870 క్యూసెక్కుల నీరు, స్పిల్ వే నుంచి 1,17,385 క్యూసెక్కుల నీరు, సుంకేసుల ప్రాజెక్టు నుంచి36,909, క్యూసెక్కుల నీరు, హంద్రీ నుంచి 5890 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. శ్రీశైలం జలాశయం నుంచి క్రిందకు 2,02,456 క్యూసెక్కుల నీరును సాగర్ కు వదులుతున్నారు. ముచ్చటగా ఈ ఏడాది మూడోసారి ట్రస్ట్ గేట్లే ఎత్తటంతో ప్రయాణికుల సందడి మొదలైంది.

# అప్రమత్తంగా ఉండాలి

**(మొదటి పేజి తరువాయి)**

రాష్ట్రంలోని మహిళలు అందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్ట్ 15 నుంచి ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభిస్తున్న ఏపీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం స్త్రీశక్తి' సన్నద్ధతపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం సచివాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సమీక్షలో సీఎం అధికారులను ఆదేశించారు. అధిక రద్దీకి అవకాశం ఉండటంతో ట్రాఫిక్ నిర్వహణ సమర్థంగా చేయాలని, అందుకు తగ్గట్టు- సామర్థం పెంచుకోవాలని, భద్రత కూడా ముఖ్యమని స్పష్టం చేశారు. ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని... ఎక్కడా ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని సూచించారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం అమలుకు సంబంధించి ప్రయాణికుల నుంచి ఎప్పటికప్పుడు ఫీడ్ బ్యాక్ తీసుకుని, దానికి అనుగుణంగా పథకాన్ని మరింత మెరుగ్గా అమలు పరచాలని సీఎం నిర్దేశిరచారు. సర్వీస్ ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా సేవలు అందించేలా చూడాలన్నారు. ఈపోస్ మిషన్లకు జీపీఎస్ తప్పనిసరిగా ఎనేబుల్ చేసి ట్రాక్ చేయడం ద్వారా ప్రయాణికులకు సమాచారాన్ని అందించాలి. ఆర్టీజీఎస్‌తో అనుసంధానమై పనిచేయాలి. సమస్యలు ఎక్కడైనా ఉత్పన్నమైతే వాటిని వెంటనే పరిష్కరించేలా వ్యవస్థ సిద్దంగా ఉండాలి. బస్ స్టేషన్లు అత్యంత పరిశుభ్రంగా ఉండాలి. ఎప్పటికప్పుడు చెత్త తొలిగించాలి. టాయిలెట్లను ప్రతి 2 గంటలకు ఒకసారి
శుభ్రపరచాలి. దీనిపై ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలి. ప్రయాణికులు ఎక్కడా అసౌకర్యానికి గురి కాకూడదు. అన్ని బస్ స్టేషన్లలో తాగునీటి కోసం ఆర్వో ఎ÷-లాంట్లు- ఏర్పాటు- చేయాలి. రూ.30 కోట్లతో చేపట్టిన బస్ స్టేషన్ల మరమ్మతులు, పెయింటింగ్ పనులు ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి కావాలి. అవసరమైన చోట్ల కొత్తగా ఫ్యాన్లు, చైర్లు ఏర్పాటు- చేయాలి. ప్యాసింజర్లకు సహకరించేలా 24 గంటలు ఆర్టీసీ సిబ్బంది బస్ స్టేషన్‌లో అందుబాటు-లో ఉండాలి. రద్దీకి అనుగుణంగా బస్సు సర్వీసులు అదనంగా నడపాల్సి వస్తుండటంతో బస్సులు ఎక్కడా బ్రేక్ డౌన్ కాకుండా చర్యలు తీసుకున్నామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ- ఆర్డనరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులలో మహిళలు రాష్ట్రమంతా ప్రయాణించవచ్చని వివరించారు. వీరికి జీరో ఫేర్ టిక్కెట్ కోసం ఈపోస్ మిషన్లలో సాఫ్ట్‌వేర్ ఆగస్ట్ 14కల్లా అప్డేట్ చేస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి సిబ్బందికి శిక్షణ కూడా పూర్తయ్యిందని వెల్లడించారు. స్త్రీశక్తి పథకాన్ని ముఖ్యమంత్రి ఈనెల 15న మధ్యాహ్నం విజయవాడలోని పండింట్ నెహ్రూ బస్ స్టేషన్‌లో ప్రారంభిస్తారు. మరోవైపు సమీక్షలో ముఖ్యమంత్రి రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లకు అందించే సాయంపైనా అధికారులతో చర్చించారు. ఆటో డ్రైవర్లకు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలతో కలిపి... కొత్త పథకం రూపొందించేందుకు సమగ్రంగా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు.

# బండి సంజయ్‌కి కేటీఆర్ లీగల్ నోటీసులు..!

హైదరాబాద్,**ఆగస్టు12ప్రజావినికిడి,** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కల్వకుంట్ల తారక రామారావు మంగళవారం లీగల్ నోటీసులు పంపించారు. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని, నిరాధారమైనవని, అవి తన ప్రతిష్టను దిగజార్చే ఉద్దేశంతో చేసినవని కేటీఆర్ లీగల్ నోటీసులో పేర్కొన్నారు. ఈ నెల 8వ తేదీన బండి సంజయ్ నిర్వహించిన పత్రికా సమావేశంలో చేసిన ఆరోపణలపై కేటీఆర్ ఈ నోటీసులను పంపించారు. బండి సంజయ్ చేసిన ఆరోపణలు నిరాధారమైనవని, దురుద్దేశ పూరితమైనవని కేటీఆర్ తరపు న్యాయవాదులు నోటీసులో తెలిపారు. బండి సంజయ్ తన హోదాను దుర్వినియోగం చేస్తూ, ప్రజల్లో తన ప్రతిష్టను దిగజార్చడానికి ప్రయత్నిస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. కేవలం రాజకీయంగా వార్తల్లో నిలిచేందుకు అడ్డగోలుగా ప్రాపగండ చేస్తున్న బండి సంజయ్ పదేపదే ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు. బండి సంజయ్ ఆరోపణలతో తన ప్రతిష్టకు భంగం కలిగిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు-తో పాటు- ఆ తర్వాత మంత్రిగా తాను అనేక రంగాల్లో అద్భుతమైన సేవలు అందించానని చెప్పుకొచ్చారు. అయితే బండి సంజయ్ పదేపదే చేస్తున్న వ్యాఖ్యలతో తన క్లయింట్ కేటీఆర్ పరువుకి భంగం కలుగుతుందని నోటీసులో న్యాయవాదులు పేర్కొన్నారు. మీడియా సమావేశంలో బండి సంజయ్ చేసిన ఏ వ్యాఖ్యలకు కూడా ఎలాంటి సాక్ష్యాధారాలు లేవని, ఒక పార్లమెంటు- సభ్యుడుగా, కేంద్ర మంత్రిగా బాధ్యత కలిగిన పదవుల్లో ఉండి మరొక శాసనసభ్యుడుపైన అసత్య పూరిత అడ్డగోలు వ్యాఖ్యలు చేశారని లీగల్ నోటీ-సులో కేటీ-ఆర్ న్యాయవాదులు ప్రస్తావించారు. బండి సంజయ్ చేసిన ఆరోపణలకు ఎలాంటి ఆధారం లేదని, ఇవి కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే చేశారని నోటీ-సులో వెల్లడించారు. ఈ నేపథ్యంలో బండి సంజయ్ కేటీఆర్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. కేటీఆర్ అతని కుటుంబ సభ్యులపై భవిష్యత్తులో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎలాంటి దురుద్దేశపూర్వక వ్యాఖ్యలు చేయకుండా ఉండాలని నోటీ-సులో కోరారు. నోటీసులు అందిన ఏడు రోజుల్లోగా ఈ డిమాండ్లను పాటించని పక్షంలో, చట్టపరంగా సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఆరోపణలతో కలిగిన నష్టానికి బండి సంజయ్ బాధ్యత వహించాల్సి ఉంటుందని నోటీసులో కేటీఆర్ న్యాయవాదులు పేర్కొన్నారు.

# వాణిజ్య ఒప్పందంపై చర్చలు కొనసాగుతున్నాయి

**న్యూఢిల్లీ,ఆగస్టు12ప్రజావినికిడి,**

అమెరికా కొన్ని భారతీయ ఉత్పత్తులపై కొత్తగా సుంకాలు విధించినప్పటికీ, ఆ దేశంతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు కొనసాగుతున్నాయని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. వాణిజ్యం, పెట్టుబడులను పెంచడమే లక్ష్యంగా వాషింగ్టన్‌తో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపింది. ఈ మేరకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద మంగళవారం లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.భారత్ నుంచి ఎగుమతి అయ్యే కొన్ని వస్తువులపై అమెరికా ఆగస్టు 7 నుంచి 25 శాతం సుంకం విధించిందని మంత్రి తెలిపారు. దీనివల్ల అమెరికాకు జరిగే మొత్తం భారత ఎగుమతుల్లో దాదాపు 55 శాతం విలువపై ప్రభావం పడుతుందని అంచనా వేస్తున్నట్లు వివరించారు. అంతేకాకుండా, మరికొన్ని భారతీయ వస్తువులపై ఈ నెల, అంటే ఆగస్టు 27 నుంచి అదనంగా మరో 25 శాతం సుంకాన్ని విధించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే, ఫార్మాస్యూటికల్స్, ఎలక్ట్రానిక్స్ వంటి కీలక రంగాల ఉత్పత్తులపై ఇప్పటివరకు ఎలాంటి అదనపు సుంకాలు విధించలేదని ఆయన స్పష్టం చేశారు.అమెరికా విధించిన సుంకాల వల్ల భారత ఎగుమతులపై, ముఖ్యంగా టెక్స్‌టైల్స్ రంగంపై పడే ప్రభావాన్ని అంచనా వేస్తున్నామని జితిన్ ప్రసాద తెలిపారు. ఉత్పత్తి నాణ్యత, డిమాండ్, ఒప్పందాలు వంటి అనేక అంశాలు ఈ ప్రభావాన్ని నిర్ధారిస్తాయని అన్నారు. ఈ విషయంపై ఎగుమతిదారులు, పారిశ్రామిక వర్గాలతో సహా అన్ని భాగస్వామ్య పక్షాలతో ప్రభుత్వం నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని ఆయన చెప్పారు. రైతులు, కార్మికులు, పారిశ్రామికవేత్తలు, ఎంఎస్ఎంఈల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని హామీ ఇచ్చారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న తాజా సుంకాల నిర్ణయాలను భారత ప్రభుత్వం "అన్యాయమైనవి, అహేతుకమైనవి, సమర్థనీయం కానివి" అని అభివర్ణించింది. "భారతదేశంలోని 140 కోట్ల ప్రజల ఇంధన భద్రతను దృష్టిలో ఉంచుకుని, మార్కెట్ అంశాల ఆధారంగానే మా దిగుమతులు ఉంటాయి. ఈ విషయంలో మా వైఖరిని ఇప్పటికే స్పష్టం చేశాం. అనేక ఇతర దేశాలు కూడా తమ జాతీయ ప్రయోజనాల కోసం చర్యలు తీసుకుంటుంటే... కేవలం భారత్‌పైనే అమెరికా అదనపు సుంకాలు విధించడం అత్యంత దురదృష్టకరం" అని ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది.భారత్-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు 2025 మార్చిలో ప్రారంభమయ్యాయి. ఇప్పటివరకు ఐదు విడతల చర్చలు జరగ్గా, చివరిసారిగా జూలై 14 నుంచి 18 వరకు వాషింగ్టన్‌లో సమావేశమయ్యారు.

# జస్టిస్‌వర్మపై అభిశంసనకు లోక్ సభలో శ్రీకారం

**న్యూఢిల్లీ,ఆగస్టు12ప్రజావినికిడి,**

భారత న్యాయవ్యవస్థ చరిత్రలో అత్యంత అరుదైన, రాజ్యాంగపరంగా కీలకమైన పరిణామం చోటుచేసుకుంది. అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మపై అభిశంసన ప్రక్రియకు లోక్‌సభ మంగళవారం శ్రీకారం చుట్టింది. ఆయన అధికారిక నివాసంలో కాలిపోయిన స్థితిలో భారీగా నగదు కట్టలు లభ్యం కావడం ఈ పరిణామాలకు దారితీసింది. ఈ అభిశంసన తీర్మానాన్ని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సభలో అధికారికంగా చదివి వినిపించారు.ఈ ఏడాది మార్చిలో ఢిల్లీలోని జస్టిస్ వర్మ ప్రభుత్వ నివాసంలో అగ్నిప్రమాదం జరిగినప్పుడు కాలిపోయిన కరెన్సీ నోట్ల కట్టలు బయటపడ్డాయి. ఈ ఘటనపై జరిగిన అంతర్గత న్యాయ విచారణలో, ఆ నగదుపై జస్టిస్ వర్మకు "రహస్య లేదా క్రియాశీలక నియంత్రణ" ఉందని తేలింది. ఈ నివేదిక ఆధారంగా, భారత ప్రధాన న్యాయమూర్తి ఆయనను పదవి నుంచి తొలగించాలని సిఫార్సు చేశారు. దీనిని అనుసరించి, రవిశంకర్ ప్రసాద్‌తో పాటు లోక్‌సభ నుంచి 146 మంది, రాజ్యసభ నుంచి 63 మంది సభ్యులు సంతకాలు చేసిన అభిశంసన తీర్మాన నోటీసును జులై 31న స్పీకర్‌కు అందజేశారు.ఈ తీర్మానంలో ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని భావించి, దానిని చర్చకు స్వీకరిస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. "నిబంధనల ప్రకారం ఈ తీర్మానంలో తగిన బలం ఉందని నేను భావిస్తున్నాను. అందుకే దీనిని స్వీకరించి, ఆరోపణలపై విచారణకు ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నాను" అని ఆయన తెలిపారు. జడ్జిల విచారణ చట్టం-1968 ప్రకారం ఏర్పాటైన ఈ త్రిసభ్య కమిటీలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరవింద్ కుమార్, మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మణీంద్ర మోహన్ శ్రీవాస్తవ, కర్ణాటక హైకోర్టు సీనియర్ న్యాయవాది వి.వి. ఆచార్య సభ్యులుగా ఉంటారని స్పీకర్ వెల్లడించారు.

# వామన్‌రావు దంపతుల హత్య కేసు సిబిఐకి

**న్యూఢిల్లీ,ఆగస్టు12ప్రజావినికిడి,**



న్యాయవాద దంపతులు గట్టు వామన్‌రావ్, నాగమణిల హత్య కేసును మంగళవారం సుప్రీంకోర్టు సిబిఐకి అప్పగించింది. ఈమేరకు తెలంగాణ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. వామన్‌రావు స్వగ్రామం పెద్దపల్లి జిల్లా, మంథని మండలంలోని గుంజపడుగ. 2021లో పెద్దపల్లి జిల్లా కల్వచర్ల గ్రామ శివారులో ఈ న్యాయవాద దంపతులు వెళ్తున్న కారును అడ్డగించి నడిరోడ్డుపై కత్తులతో పొడిచి దారుణంగా హతమార్చారు. ఈ ఘటన రాష్ట్రంతో పాటు దేశంలోనూ సంచలనం సృష్టించింది.
మన తెలంగాణ/మంథని రూరల్: నాయ్యవాద దంపతు లు గట్టు వామన్‌రావ్, నాగమణిల హత్య కేసును సుప్రీం కోర్టు సిబిఐకి అప్పగించింది. మంథని మండలంలోని గుంజపడుగ గ్రామం కాగా 17 ఫిబ్రవరి 2021లో పెద్దపల్లి జిల్లా కల్వచర్ల గ్రామ శివారులో న్యాయవాద దంపతులు వెళుతున్న కారును అడ్డగించి నడిరోడ్డుపై ఇరువుర్ని దారుణంగా కత్తులతో పొడిచి హతమార్చిన సంఘటన రాష్ట్రంతో పాటు దేశంలోనూ సంచలనం సృష్టించింది. కేసులో పలువుర్ని అరెస్టు చేయగా దర్యాప్తు ఇంకా కొనసాగుతుంది. అయితే కేసును సిబిఐకి అప్పగించాలని వామన్‌రావ్ తండ్రి కిషన్ రావ్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. స్పందించిన అత్యున్నత న్యాయస్థానం కేసును సిబిఐకి అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.
జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ ఎన్‌కె సింగ్లాల ధర్మాసనం పిటిషనర్‌ను విచారించి తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. అలాగే హత్యకు సంబంధించిన వీడియోలు, పత్రాలు అందజేయాలని ఆదేశించింది. ఈ లోగా కేసును సిబిఐకి అప్పగించడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ప్రభుత్వం తరపు న్యాయవాది సుప్రీంకోర్టుకు తెలిపారు. మరోవైపు మరణవాంగ్మూలం వీడియో అసలుదేనని ఎఫ్ఎస్ఎల్ నివేదిక తేల్చింది. ఈ నివేదికను రాష్ట్ర ప్రభుత్వం కోర్టుకు వెల్లడించింది. అన్ని అంశాలను పరిశీలించి దర్యాప్తు చేయాలని సిబిఐను న్యాయస్థానం ఆదేశించింది. సిబిఐ విచారణలో వాస్తవాలు అన్ని వెలుగులోకి వస్తాయనే నమ్మకం తమకు ఉందని వామన్‌రావ్ తండ్రి కిషన్‌రావ్ తెలిపారు.

**అసలు దోషులకు శిక్ష పడాలి: శ్రీధర్ బాబు**

గట్టు వామనరావు, నాగమణి దంపతుల హత్య కేసు సిబిఐకి అప్పగించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలను రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్వాగతించారు. ఇది న్యాయ వ్యవస్థపై ప్రతి ఒక్కరికీ నమ్మకం కలిగించిందన్నారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. అసలు దోషు లు, వారికి సహకరించిన అప్పటి ప్రభుత్వ పెద్దలకు శిక్ష పడితేనే ఆ కుటుంబానికి న్యాయం జరుగుతుందన్నారు.

# భారీగా రహదారుల నిర్మాణం

**(మొదటి పేజి తరువాయి)**

పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో 17 ప్యాకేజీల ద్వారా 7,947 కిలోమీటర్లు, రోడ్లు భవనాల శాఖ పరిధిలో 17 ప్యాకేజీల ద్వారా 5,190 మేరకు రోడ్లు అభివద్ధి చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. క్యాబినెట్ ఆమోదించిన రోడ్డు పనులకు త్వరితగతిన టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలనీ, కాంట్రాక్టర్లకు ఆర్థికంగా ప్రోత్సాహం కల్పించేందుకు బ్యాంకర్లతోనూ సమావేశం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ముఖ్యమంత్రి మొదలు మంత్రులు, ప్రభుత్వ కార్యదర్శులు దష్టి పెట్టి పని చేయడంతో క్రమంగా ఆర్థిక పరిస్థితులు చక్కబడుతున్నాయని చెప్పారు. ప్రభుత్వం కాంట్రాక్టర్ల ఇబ్బందులను అధిగమించే ప్రయత్నం చేస్తుందని డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు.

అద్దంలాంటి రోడ్లు:కోమటిరెడ్డి

ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అద్దం లాంటి రోడ్లు నిర్మించనున్నామని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ రోడ్ షోకు వచ్చిన డిప్యూటీ చీఫ్ మినిస్టర్ భట్టి విక్రమార్క, సహచర మంత్రివర్యులు సీతక్కకు ధన్యవాదాలు చెప్పారు. తెలంగాణ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ప్రధాన లక్ష్యమన్నారు. అందులో భాగంగానే, హైబ్రిడ్ యాన్యుటీ మోడ్‌లో రహదారుల నిర్మాణానికి పూనుకున్నామన్నారు. ప్రజలను రహదారులతో అనుసంధానించడం, రాష్ట్ర అభివద్ధిని ప్రోత్సహించడం, తెలంగాణ భవిష్యత్తుకు రూపకల్పన చేయడం అనే ఆశయంతో అవిశ్రాంతంగా కషి చేస్తున్నామన్నారు. తెలంగాణ, దేశంలోనే అత్యంత వేగంగా అభివద్ధి చెందుతున్న రాష్ట్రాలలో ఒకటనీ, గత పదేండ్లలో రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి మాత్రం ఎక్కడవేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పురోగతి ఎంత ముఖ్యమో, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం అంతే ముఖ్యమని వ్యాఖ్యానించారు. హ్యామ్ మొదటి దశలో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం 17 ప్యాకేజీలలో 7,947 కిలోమీటర్ల రోడ్డు పనులను చేపడుతుందన్నారు. రోడ్లు, భవనాల శాఖ అభివద్ధి చేయాలని తలపెట్టిన 12 వేల కిలోమీటర్ల రహదారుల్లో మొదటి దశలో 6478.33 కోట్ల రూపాయలతో 17 ప్యాకేజీలలో 5,190 కిలోమీటర్ల రోడ్లను అభివద్ధి చేస్తుందన్నారు. మిగిలిన 6810 కిలోమీటర్ల రహదారులను వచ్చే డిసెంబర్ నాటికి టెండర్లు పిలిచేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మెన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పంచాయతీరాజ్ శాఖ ముఖ్యకార్యదర్శి ఎన్.శ్రీధర్, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తదితరులు పాల్గొన్నారు.

# ఓరుగల్లు ఒణికింది

**(మొదటి పేజి తరువాయి)**

భారీ వర్షాల కారణంగా రోడ్లు, బస్‌స్టాండ్, రైల్వే స్టేషన్లు జలమయం అవుతున్నాయి. కాలనీలు చెరువులను తలపిస్తున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ముందస్తూ.. చర్యలు చేపడుతుంది. ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేస్తూ.. అధికారులను ప్రజలతో సమన్వయం అయ్యేలా.. చూస్తుంది. హనుమకొండ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని రాష్ట్ర వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. అవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటకు రావొద్దని అధికారులు సూచిస్తున్నారు. జిల్లా ప్రజలు వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని తెలుపుతున్నారు. పొలాల దగ్గరకు వెళ్లాల్సిన రైతుల కూడా జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ప్రజల దృష్ట్యా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేసినట్లు- తెలిపారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే ప్రజలు కంట్రోల్ రూమ్ నెంబర్ 7981975495 కు ఫోన్ చేయాలని అధికారులు వెల్లడించారు. ఇకపోతే ఎగువన కురుస్తున్న వర్షాలతో నాగార్జున సాగర్ జలాశయానికి వరద ప్రవాహం పెరిగింది. దీంతో అధికారులు 16 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టుకు 1,77,173 క్యూసెక్కుల వరద వస్తోంది. స్పిల్‌వే ద్వారా 1,28,768 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రస్తుత నీటి మట్టం 589 అడుగులుగా ఉంది. ఇకపోతే వరంగల్, హనుమకొండ, కాజీపేటలో భారీ వర్షం కురిసింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో హనుమకొండ బస్టాండ్, చౌరస్తా, ఇతర లోతట్టు- ప్రాంతాల్లో భారీగా నీరు నిలిచింది. రహదారులు జలమయమయ్యాయి. ఇళ్లల్లోకి వరద నీరు చేరడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. రోడ్డుపై భారీగా నీరు నిలవడంతో ఎక్కడికక్కడే వాహనాలు నిలిచిపోయాయి. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. వర్ధన్నపేటలోని ఆకేరువాగు పొంగిపొర్లుతోంది. సంగెం మండలం ఎల్గూరురంగంపేట పెద్దచెరువు, పర్వతగిరి మండలం ఏనుగల్లు ఊరచెరువు మత్తడి పోస్తోంది. ఎల్గూరు స్టేషన్ పరిధిలోని తిమ్మాపురం- ఎల్గూరు రంగంపేట గ్రామాల మధ్య రైల్వే అండర్ పాసు పూర్తిగా నీటితో నిండిపోయింది. దీంతో ఆ గ్రామాల మధ్య వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. గ్రామానికి రెండు వైపులా రహదారి దిగ్బంధం కావటంతో ఎల్గూరు రంగంపేట గ్రామం జల దిగ్బంధమైంది. వరదల కారణంగా వర్ధన్నపేట తహశీల్దార్ కార్యాలయం నీట మునిగింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గ్రామాల్లో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. ఆముదాల పల్లెలో గండివాగు పంట పొలాల మీదుగా ఉధృతంగా ప్రవహిస్తోంది. గోల్లబుద్ధారం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రాంగణం పూర్తిగా జలమయమై, విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గ్రామంలో ప్రజల రాకపోకలు నిలిచిపోయాయి. గద్దగుంట వాగు పొంగి, భూపాలపల్లి నుంచి రాంపూర్,గోల్లబుద్ధారం మీదుగా గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారిపై నీరు నిలిచిపోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఇదిలావుంటే గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలతో తెలంగాణలోని పలు ప్రాంతాలు తడిసి ముద్దావుతున్నాయి. తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, కరీంనగర్, వరంగల్, హనుమకొండ, మహబూబ్‌నగర్, జనగామ, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. దీంతో ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఇక రాష్ట్రంలో బుధవారం అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. యాదాద్రి భువనగిరి, మహబూబ్‌నగర్, హనుమకొండ, జనగామ, వరంగల్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. పెద్దపల్లి, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, సిద్ధిపేట, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మేడ్చల్ మల్కాజ్‌గిరి, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. అందుకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

# సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు అరికట్టవచ్చు..

**యువకులు,ప్రజల సహకారంతో కాశిరెడ్డి గూడ గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు..**

**దాత కిరణ్ కుమార్ ను అభినందించిన ఏసీపీ లక్ష్మీనారాయణ రెడ్డి.. -హాజరైన సీఐ.విజయ్ కుమార్,ఎస్ఐ రాజేష్..**





ప్రజావినికిడి,(షాద్ నగర్):గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలు అరికట్టే అవకాశం ఉందని ఏసీపీ లక్ష్మీనారాయణ అన్నారు.మండల పరిధిలోని కాశీరెడ్డి గూడ గ్రామంలో మంగళవారం దాత కిరణ్ కుమార్,యువకులు,ప్రజల సహకారంతో గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా ఏసీపీ లక్ష్మీనారాయణ,సీఐ.విజయ్ కుమార్,ఎస్ఐ రాజేష్ హాజరయ్యి ప్రారంభించారు.సీసీ కెమెరాల ఏర్పాటుపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ,ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని,సీసీ కెమెరాల వల్ల భద్రత ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు.అలాగే రోడ్డు ప్రమాదాలు,దొంగతనాల నివారణకు రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.గ్రామంలోని ప్రధాన రహదారులు బస్టాండ్ చౌరస్తాలో ఏర్పాటు చేస్తే నేరాలను అరికట్టవచ్చని తెలిపారు.సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ పెద్దలు,దాతలు సహకరించాలని సూచించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,నేర నిరోధనలో అదేవిధంగా పరిశోధనలో సీసీ కెమెరాల పాత్ర ప్రత్యేకమని,మండలంలోని ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా సీసీ కెమెరాల ఏర్పాటు చేయించిన దాత కిరణ్ కుమార్ ను స్థానిక పోలీస్ అధికారులు అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,గ్రామ పెద్దలను మరియు యువకులను తదితరులు అభినందించారు.

# ఆగస్టు 16న ఛలో షాద్ నగర్..

**వికలాంగుల చేయూత పెన్షన్ దారుల సదస్సు..**

**ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్,విఎచ్ పిఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ..**

**-పెంట నోళ్ళ నరసింహ మాదిగ ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**వృద్ధులు, వితంతువుల చేయూత పెన్షన్ 4 వేలకు,వికలాంగుల పెన్షన్ 6 వేలకు పెంచాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి పెన్షన్ హామీని నెరవేర్చాలని,అర్హులైన ప్రతి ఒక్కరికి అంటే కొత్త వారికి కూడా పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సభ జరుగుతుంది కావున అన్ని గ్రామాల్లో ఉన్న పెన్షన్ దారులు,పెన్షన్ రాని వాళ్ళు, వికలాంగులు,వృద్ధులు వితంతువులు,ఒంటరి మహిళలు,చేనేత కార్మికులు,గీత కార్మికులు,బీడీ కార్మికులు,బోదకాలు బాధితులు,హెచ్ఐవి,డయాలసిస్ బాధితులను,చేయూత పరిధిలోకి వచ్చే పెన్షన్ దారులందరూ గ్రామాల్లో ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసుకొని అధిక సంఖ్యలో సభకు తరలి రావాలని కోరుతున్నాం.షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో జరిగే సభను విజయవంతం చేయడం కోసం పెన్షన్ దారులను ఏకం చేస్తూ సభకు తరలించాలి.

## సర్దార్ నగర్ గ్రామంలో నూతన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం..ఏర్పాటు చేయుటకు వృత్తి నైపుణ్యం పరీక్షలు నిర్వహించిన జిల్లా మత్స్యశాఖ అధికారిని పూర్ణిమ..



**ప్రజావినికిడి,(రంగారెడ్డి):**
జిల్లా లోని షాబాద్ మండలం సర్దార్ నగర్ గ్రామంలో గ్రామ ముదిరాజ్ లకు జిల్లా మత్స్య శాఖ అధికారి పూర్ణిమ వృత్తి నైపుణ్య పరీక్షను ఈ రోజు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కో-ఆపరేటివ్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ రిజిస్టర్ ప్రవీణ్ కుమార్ సార్ జిల్లా మత్స్య శాఖ సిబ్బంది,మధురాపూర్ ఎఫ్ సి ఎస్ అధ్యక్షులు భైరమోని సతీష్ ముదిరాజ్,షాబాద్ మండల ముదిరాజ్ అధ్యక్షులు నానాజీపురం లింగం,పాలమాకు మాసయ్య,పద్మ విజయ్ కుమార్,మాస్టర్ కొత్తూర్ రాజు%డ% సర్దార్ నగర్ గ్రామ చీఫ్ ప్రమోటర్ మోర్పురాజు(శివకుమార్),మోర్పు యాదయ్య,మర్పల్లి బాల్ రాజ్,బండారి బాల్ రాజ్,మర్పల్లి చెన్నయ్య,గడ్డమీది శంకర్,మర్పల్లి పవన్,గడ్డమీది నరేష్,మర్పల్లి ప్రవీణ్, గడ్డమీది సురేష్,కాకునూరి సందీప్,గడ్డమీదియాదయ్య,మార్పల్లి విష్ణు,మర్పల్లి చందు,బేగరి యాదయ్య పాల్గొన్నారు.

# భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐ ఎస్ఎఫ్

**షాద్ నగర్ బాలికలా వసతి గృహంలో టఏఐఎస్ ఎఫ్ఊ90వ ఆవిర్భావ దినోత్సవ వేడుక**

**ఏఐఎస్ఎఫ్ జండా ఆవిష్కరించిన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం. పవన్ చౌహాన్**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
పట్టణంలోని ఎస్సీ బాలికల కళాశాల వసతి గృహంలో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం జరిగింది ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ ఆధ్వర్యంలో ఈ యొక్క కార్యక్రమం నిర్వహించి దీనికి ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పవన్ చౌహాన్ హాజరయ్యారు.అనంతరం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పవన్ చవాన్ జెండా ఆవిష్కరించారు. అలాగే విద్యార్థులతో ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పవన్ చవాన్ మాట్లాడుతూ
భారత దేశ స్వాతంత్ర్యమే లక్ష్యంగా దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘంగా ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో మహానగరంలో భగత్ సింగ్, రాజ్ గుర్,సుఖ్ దేవ్, ఆజాద్ ల ఇంకా ఎందరో వీరుల ఆశయ సాధన కోసం బబ్రుద్దీన్, ప్రేమ్ నారాయణ భార్గవ నాయకత్వాన 1936 ఆగస్టు12న ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించింది.
బ్రిటీష్ సామ్రాజ్యవాదుల బానిసచేర నుంచి మాతృభూమి విముక్తి కై సాగిన వీరోచిత స్వాతంత్ర్య ఉద్యమంలో పొత్తిళ్లలోనే పిడికిళ్లు బిగించి స్వాతంత్ర్యము మా జన్మహక్కుఅని మా అంతం చూసిన స్వాతంత్ర్యోద్యమ పంతం వీడం అంటూ నినదించి భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని, భరతమాత బానిస సంకెళ్ళ నుంచి విముక్తి కావాలని ఎందరో విద్యార్థుల విప్లవ కిషోరులను బలిదానం చేసిన ఘనమైన చరిత్ర కలిగిన దేశములోనే ఏకైక విద్యార్థి సంఘం
పోరాటాలు, త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటైన ఈ విద్యార్థి సంఘం స్వాతంత్ర్య అనంతరం ప్రభుత్వ విద్యా పరిరక్షణకై, శాస్త్రీయ విద్య, కామన్ విద్యావిధానం అమలుపైనిరంతరం పోరాటాలు సాగిస్తూ 89 సంవత్సరాలుగా విద్యార్థుల శ్రేయస్సు కోసం అశేష త్యాగాలు చేస్తూ ఆవిర్భావం నాటి నుంచి నేటి వరకు గల్లి నుండి డిల్లీ వరకు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలే ఊపిరిగా పోరాటాలే ప్రాణంగా విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా చదువుతూ పోరాడుతాం.. చదువుకై పోరాడుతాం అంటూ తెలంగాణ రైతాంగ పోరాటంలో, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని వీరోచిత పోరాటం,18 సంవత్సరములకు ఓటుహక్కు ఉద్యమం, %దీ.జు౦% లో %దీ.జశీఎ% విద్యార్థులకు అవకాశం,మలిదశ తెలంగాణ పోరాటంలో,హాస్టళ్ల సమస్యలపై,విద్య వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకులపై అలుపెరుగని సమరశీల పోరాటాలు చేసి దేశంలో ఎన్నో విజయాలు సాధించింది ఏఐఎస్ఎఫ్.శాస్త్రీయ సోషలిజం తన గమ్యంగా,ప్రభుత్వ విద్యను, సెక్యులరిజాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడం తన కర్తవ్యమని,సమరశీల విద్యార్థి ఉద్యమాల నిర్మాణంలో నిమగ్నమైన అఖిల భారత విద్యార్థి సమాఖ్య (%ూ×ూఖీ%) 89 వసంతాలు పూర్తిచేసుకుని 90వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా విద్యార్థి విద్యార్థులతో కేక్ కట్ చేయించడం జరిగింది.విద్యార్థి విద్యార్థులకు అరటి పండ్లు పంచడం జరిగింది.
విద్యార్థిని విద్యార్థులకు, మిత్రులకు ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు...ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ షాద్ నగర్ కమిటీ..సాయి చవాన్, రాహుల్,అరుణ్, ప్రకాష్,సునీల్, గణేష్, అమ్మాయిలు,అంకిత,నిఖిత, నందిని,స్వాతి,పవిత్ర,పల్లవి, తదితరులు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా సూర్యగిరి ఎల్లమ్మ ఘట్టం ఊరేగింపు

**బైకన్ భూలక్ష్మి వెంకటేష్ యాదవ్ ఇంటి నుండి ఘట్టం ఊరేగింపు..**

**శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న**

**బైకని సదానంద్ యాదవ్..అనిల్ యాదవ్..**





**ప్రజావినికిడి,(మహేశ్వరం):** మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ మున్సిపల్ రావిరాల గ్రామంలో శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ 42వ ఉత్సవాల భాగంగా అమ్మవారి ఘటం ఊరేగింపు మొదటి రోజు బైకన్ భూలక్ష్మి వెంకటేష్ యాదవ్ ఇంటి నుండి ఘట్టం ఊరేగింపు అత్యంత వైభవంగా జరిగింది. రావిరాల గ్రామంలో ప్రధాన వీధుల గుండా అమ్మవారి ఘట్టం ఊరేగింపు కన్నుల విందుగా జరిగింది. గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కట్ట ఊరేగింపులు తిలకించారు. అమ్మవారి నమ్మికున్న భక్తులకు కొంగుబంగారం శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ దేవాలయం లక్షల సంఖ్యలో భక్తులు వచ్చి దర్శించుకుంటూ ఉంటారు ప్రతి మంగళవారం 42 సంవత్సరం వార్షికోత్సవ ఉత్సవాల భాగంగా ఈ సంవత్సరం భారీ ఎత్తున ఉత్సవాల ఏర్పాట్లు జరుగుతున్నాయి రాత్రి జరిగిన ఘట్టం ఊరేగింపు కార్యక్రమంలో బైకన్ భూలక్ష్మి వెంకటేష్ యాదవ్ కుటుంబ సభ్యులు,గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలి..

**ప్రజలందరికీ అంతా మంచి జరగాలి.. - శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న**

**మాజీ మంత్రులు మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.. - మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి..**

**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య.. - మంత్రులకు ఘన స్వాగతం పలికిన ఆలయ కమిటీ..**





**ప్రజావినికిడి,(మహేశ్వరం):**
తెలంగాణరాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని మాజీ మంత్రులు మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య అన్నారు.
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ రావిరాల గ్రామంలో స్వయంభు శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ 42వ వార్షికోత్సవ బోనాల ఉత్సవాలు కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో మాజీ మంత్రులు,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య,టిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాకేష్ రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ,అతి పురాతన స్వయంభు శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ దేవాలయం బోనాల ఉత్సవానికి అశేషంగా తరలివచ్చిన భక్తులు తాళమేళాలతో,
డప్పుల వాయిద్యాలతో,పోతరాజుల వీరంగంతో,శివసత్తుల ఆటపాటలతో అమ్మవారికి బోనాలు సమర్పించారని తెలిపారు.ఉత్సవాలు శాంతియుతంగా ముగిసేలా అందరూ సహకరించాలని ఆమె కోరారు.రాష్ట్ర ప్రజలందరికీ అంతా మంచి జరగాలని కోరుకున్న కోరికలు నెరవేరే విధంగా చూడాలని అమ్మవారిని ప్రార్థించారు. ఉత్సవాలకు అన్ని రకాల సదుపాయాలు కల్పించిన మున్సిపల్ సిబ్బంది,పోలీస్ శాఖకు సబితా ఇంద్రారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రెడ్డి గళ్ళ రత్నం,అధ్యక్షులు జిల్లల లక్ష్మయ్య,మాజీ కౌన్సిలర్ సుమన్,ఆలయ ఈవో మోహన్ రావు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# రైతు భీమాకు దరఖాస్తు చేసుకోవాలి.

**షాద్ నగర్ సహాయ వ్యవసాయ సంచాలకులు రమాదేవి**

**మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో దరఖాస్తులను పరిశీలన**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**డివిజన్ లో రైతు బీమా దరఖాస్తులకు చివరి గడువు అని,ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని రైతులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని షాద్ నగర్ సహాయ వ్యవసాయ సంచాలకులు రమాదేవి తెలిపారు. ఫరూఖ్ నగర్ మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో మంగళవారం ఆమె రైతు బీమా నమోదు ప్రక్రియను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.18 నుండి 59 ఏళ్ల మధ్య వయస్సు గల రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.రైతులు తమ ఆధార్ కార్డు,నామినీ ఆధార్ కార్డు,పట్టాదార్ పాస్ బుక్,దరఖాస్తు ఫారమ్‌తో సంబంధిత వ్యవసాయ అధికారి కార్యాలయం,రైతు వేదిక లేదా వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.రైతు బీమాకు నమోదైన రైతులు అకాలంగా మరణిస్తే,నామినీ అకౌంట్లోకి ఎల్ఐసి ద్వారా రూ.5 లక్షలు జమ చేయబడతాయని, ఎల్ఐసి ప్రీమియంను పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని ఆమె వెల్లడించారు.అర్హత కలిగిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.ఇంతకుముందు రైతు బీమా నమోదైన రైతులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి తేజ్ కుమార్ మరియు రైతులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# బోగస్ ఓట్లతో అధికారంలోకి బీజేపీ

దేశంలో స్వయం ప్రతిపత్తి గల సంస్థలు బిజెపి పార్టీ కనుసైగల్లో పనిచేస్తున్నాయి?

కర్ణాటక రాష్ట్రంలో దాదాపు లక్ష బోగస్ ఉన్నట్లు గుర్తింపు

కర్ణాటకలో ఒకే ఇంట్లో 80 ఓట్లు,అందరికీ ఒకడే తండ్రి ఇది ఎలా సాధ్యం.?

బిజెపి పార్టీ ఆర్థిక నేరగాలకు అండగా నిలబడుతుంది.. ఎమ్మెల్యే శంకర్..

భవిష్యత్తులో ఎవరు ఊహించని విధంగా రాహుల్ గాంధీ ప్రధాని

దేశం కోసం ప్రాణాలు అర్పించింది గాంధీ కుటుంబం మాత్రమే

దేశం మొత్తం రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ అరెస్టును ముక్తకంఠంతో వ్యతిరేకిస్తోంది..

ఓట్ల గల్లంత విషయంలో టిఆర్ఎస్ పార్టీ ఎందుకు మౌనం వహిస్తోంది..

రాహుల్ గాంధీ చేసిన విమర్శలకు ఉదాహరణ మొదళ్ల గుడ గ్రామంలో చూడవచ్చు

ఒక్క మొదళ్ల గుడ గ్రామంలో దాదాపు 270 బోగస్ ఓట్లు ఉన్నాయి..

పూర్తి వివరాలతో బోగస్ ఓట్ల వివరాలు అందజేస్తాం.. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** కేంద్రంలో బిజెపి పార్టీ దొంగ ఓట్లతో అధికారంలోకి వచ్చి నరేంద్ర మోడీ ప్రధాని అయ్యారని విమర్శించారు.షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,ఎలక్షన్ కమిషన్ పనితీరుపై సందేహం వ్యక్తం చేస్తున్న ఇప్పటివరకు సరైన సమాచారం ఇవ్వకుండా బిజెపి ప్రభుత్వం అరెస్టుల పర్వం కొనసాగిస్తున్నారని దీనిని కాంగ్రెస్ పార్టీ పరంగా పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు.గత ఎన్నికల్లో ఎన్నో అవకతవకలు జరిగాయని ప్రజల ముందుకు మా నాయకుడు రాహుల్ గాంధీ తీసుకువస్తే ఎలక్షన్ కమిషన్ వాటికి సమాధానాలు ఇవ్వడం లేదని అన్నారు.మా నాయకుడు రాహుల్ గాంధీ అన్ని ఆధారాలతో కర్ణాటక రాష్ట్రంలోని మహదేవపురా నియోజకవర్గంలో ఒకే ఇంటి నెంబర్ పై దాదాపు 80 ఓట్లు కలిగి ఉండడం ఏంటని వారందరికీ ఒకే తండ్రి గా పేరు నమోదు చేయడం చూస్తుంటే ఎలక్షన్ కమిషన్ ఎంత బాధ్యతగా పనిచేస్తుందో అర్థం చేసుకోవచ్చు అని అన్నారు.ఇలాంటి విషయాలు బయటపెట్టి నిలదీస్తున్న మా నాయకుడు రాహుల్ గాంధీని అరెస్టు చేశారని విమర్శించారు.ఇదే కర్ణాటక రాష్ట్రంలో దాదాపు లక్ష బోగస్ ఓట్లు ఉన్నట్లు కాంగ్రెస్ పార్టీ గుర్తించిందన్నారు. తప్పుడు మార్గంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ పార్టీ ని ఇదేమని ప్రశ్నిస్తే 300 మంది ఎంపీలను అడ్డుకొని అరెస్టులు చేస్తారా అని అన్నారు.అక్రమ అరెస్టులను దేశం మొత్తం ముక్తకంఠంతో వ్యతిరేకిస్తుంటే సోయిలేని బిఆర్ఎస్ పార్టీ ఎందుకు విమర్శించడం లేదని వాపోయారు.రాహుల్ గాంధీ బోగస్ ఓట్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్న సమయంలో 5 లక్షల మంది ఓటర్లు ఆన్లైన్లో రాహుల్ గాంధీకి మద్దతు తెలపడం జరిగిందని అన్నారు. భారతదేశానికి స్వాతంత్రం తెచ్చుకున్న తరువాత కట్టుదిట్టమైన భారత రాజ్యాంగంతో భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఒకే వ్యక్తికి ఒకే ఓటు అన్న నినాదంతో ఎన్నికల నిర్వహణ జరుగుతూ వచ్చింది కానీ బిజెపి పార్టీకి వ్యతిరేకంగా ఉన్న ఓట్లను తొలగించి వారికి అనుకూలంగా ఉన్నవారికి బోగస్



ఓట్లు సృష్టిస్తున్నారని అన్నారు.దేశంలో స్వయం ప్రతిపత్తి గల సంస్థలు బిజెపి పార్టీ కనుసైగల్లో పనిచేస్తున్నాయని అదేవిధంగా ఎలక్షన్ కమిషన్ ను బిజెపి పార్టీ చెప్పు చేతుల్లో పెట్టుకొని వారికి అనుకూలంగా మార్చుకుంటున్నారని అన్నారు.దేశం బాగు కోసం అహర్నిశలు రాహుల్ గాంధీ కృషి చేస్తున్నారని బోగస్ ఓట్లపై పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ వాదన వినిపిస్తే 300 మంది ఎంపీలు కలిసి ఫిర్యాదు చేయడానికి వెళితే సామాన్య వ్యక్తులను అరెస్టు చేసినట్లు రాహుల్ గాంధీని ప్రియాంక గాంధీని,అఖిలేష్ యాదవ్ ను అడ్డుకొని అరెస్టు చేయడమేంటని ధ్వజమెత్తారు. భారతదేశ కోసం ప్రాణాలు అర్పించింది గాంధీ కుటుంబం మాత్రమేనని దేశంలో అన్యాయం జరుగుతోందని నిలదీస్తే అరెస్టులు చేస్తారా అని అన్నారు.ప్రధాని మోడీకి ఎలక్షన్ కమిషన్ తొత్తుగా మారిందని అలాగే గత ప్రభుత్వానికి కూడా పది సంవత్సరాలు కొన్ని సంస్థలుఅనుకూలంగా పనిచేశాయని గుర్తు చేశారు.భవిష్యత్తులో ఎవరు ఊహించని విధంగా రాహుల్ గాంధీ ప్రధాని కాబోతున్నారని ఈ దేశంలో నిస్వార్థ నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. భారతదేశ ఆర్థిక నేరగాళ్లకు బిజెపి ప్రభుత్వం అండగా నిలబడుతోందని భవిష్యత్తులో వారి ఆటలు ఇంకా సాగవని అన్నారు.దేశంలో రాహుల్ గాంధీ చేస్తున్న విమర్శలకు ఉదాహరణ ఉమ్మడి ఫరూక్ నగర్ మండలంలోని మొదళ్ల గుడ గ్రామం అని చెప్పవచ్చు ఎందుకంటే ఆ గ్రామంలో 270 వరకు బోగస్ ఓట్లు ఉన్నట్లు గుర్తించామని, అలాగే కాశిరెడ్డి గూడ గ్రామంలో కూడా 200 ఓట్లు ఒక కంపెనీలో పని చేస్తున్న వలస కార్మికుల వ్యక్తులపై ఉన్నట్లు గుర్తించామని ఇదేవిధంగా షాద్ నగర్ నియోజకవర్గం లోని దాదాపు 50 గ్రామాలలో బోగస్ ఓట్లు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈ బోగస్ ఓట్ల వ్యవహారం పై ఆర్డీవోకు ఎమ్మార్వోలకు కంప్లైంట్ కూడా చేయడం జరిగిందని త్వరలో మీడియా ఆధ్వర్యంలో బోగస్ ఓట్లకు సంబంధించిన సమగ్ర సమాచారం వివరించనున్నట్లు తెలిపారు.

## మేయర్ గద్వాల్ విజయలక్ష్మి రాజీనామా చేయాలి..

-డాక్టర్ దిడ్డి సుధాకర్..



**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):**హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి వెంటనే రాజీనామా చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ ఇన్చార్జి,కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ అన్నారు.బషీర్ బాగ్‌లోని రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,ఇటీవల కురిసిన వర్షాలకు హైదరాబాద్ మొత్తం జలదిగ్బంధంలో మునిగితేలుతుంటే మేయర్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.ఓ వైపు నాళాలు నిండి పోతుంటే,సీజనల్ వ్యాదులు ప్రబలతుంటే పారిశుద్ధ్యం పడకేసిందని ఆరోపించారు.వర్ష ప్రభావాల ప్రాంతాలను వెళ్లి కూడా చూడలేదన్నారు.మరో వైపు రాష్ట్ర ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి కేవలం అమీర్ పేటలో పర్యటించడం జూబ్లిహిల్స్ ఎన్నికల స్టంట్ మాత్రమేనని ఎద్దేవ చేశారు. హైదరాబాదులో అనేక ప్రాంతాలు జలదిగ్బంధంలో ఉన్నాయి.కానీ అమీర్పేటలో పర్యటించడం ఒక్కటే సరిపోదు అన్ని ప్రాంతాలను పర్యటించి అక్కడి ప్రజల సాధక బాధలు తెలుసుకొని వారిని ఆదుకోవాలని హితవు పలికారు.సీఎం పర్యటించి జిహెచ్ఎంసి అధికారులను బెదిరించడం విడ్డూరంగా ఉందన్నారు.వర్షాల తర్వాత చాలామంది రోగాల బారిన పడుతున్నారు. వెంటనే యుద్ధ ప్రాతిపదికన వారికి సరియైన వైద్య సదుపాయం ప్రభుత్వం కల్పించాలన్నారు. రాబోయే కాలంలో రోగాలు ఇంకా పెరుగుతాయి.ముందు జాగ్రత్త చర్యలు ప్రభుత్వం తీసుకోవాలన్నారు. జిహెచ్ఎంసికి కేటాయించిన బడ్జెట్ను ఇచ్చి ఉంటే హైదరాబాద్ పరిస్థితి ఇట్లా ఉండేది కాదన్నారు. దీనికి బాధ్యత వహించిన హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి వెంటనే రాజీనామా చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ ఇన్చార్జి, కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండు చేశారు.ఈకార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ మాజీ కన్వీనర్ బుర్రా రాములు గౌడ్,రాష్ట్ర నాయకులు విజయ్ ముల్లంగి,రాష్ట్ర మహిళా నాయకురాలు యమునా నర్సింగ్ గౌడ్,రాష్ట్ర నాయకులు దర్శనం రమేష్,మామిడి శెట్టి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లకై 31న బీసీల యుద్ధ భేరి..

**ప్రజావినికిడి,(అంబర్ పేట్):**



వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు ఎట్టి పరిస్థితులలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తూ ఎన్నికలకు వెళ్లాలని బీసీ రిజర్వేషన్ల సాధనకై ఆగస్ట్ 30న హైదరాబాద్ రవీంద్ర భారతిలో బీసీల యుద్ధ భేరి మహా సభను రాష్ట్రంలోని బీసీ నేతలు,కుల సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు విచ్చేసి జయప్రదం చేయాలని ఎంపీ ఆర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు. హైదరాబాద్ కాచిగూడలో బీసీ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, బీసీ సంఘం రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి శ్రావణి, బీసీ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ టీ.నందగోపాల్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ,బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించి స్థానిక ఎన్నికలలో పోవాలని సీఎం రేవంత్ రెడ్డికి హెచ్చరించారు. రిజర్వేషన్ల పేరిట ఢిల్లీకి పోయి కాలయాపనే తప్ప చేసేది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. సుప్రీంకోర్టు,కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకే రిజర్వేషన్లను కేటాయించుకోవాలని స్పష్టం చేసినా కూడా సీఎం రేవంత్ రెడ్డి కేంద్రంపై పదే పదే నెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.తూతో మంత్రంగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టి బిజెపిని అవమాన పరచడమే తప్ప చేసేది ఏమీ లేదన్నారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు పర్మిషన్ ఇచ్చిన కూడా ఆర్డినెన్స్ పేరిట గవర్నర్ ద్వారా ఆమోదింప లేక సమయం వృధా చేస్తున్నారని మండిపడ్డారు.మోడీ ప్రభుత్వం బీసీల ప్రభుత్వమని బీసీలకే పెద్ద పీట వేస్తుందని స్పష్టం చేశారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాలయాపన చేయకుండా సరైన పద్ధతిని అవలంబించి 42 శాతం బీసీల రిజర్వేషన్లను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో బీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్,బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మూల రామకృష్ణ,రాష్ట్ర నాయకులు పీ.సుధాకర్ ముదిరాజ్,జల్లెపల్లి అంజి,కరుణ,కవిత, సతిష్,హరి,శివ, చెరుకు మణికంత నేత, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలోని పలు స్వాతంత్ర సమరయోధుల విగ్రహాల శుద్ధి కార్యక్రమం..

కార్యక్రమాన్ని నిర్వహించిన భాజపా పట్టణ అధ్యక్షుడు కొరమోని హరి భూషణ్..

దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహానుభావుల త్యాగాలను స్మరించుకోవడం మన భాద్యత :అందె బాబయ్య..

కార్యక్రమంలో పాల్గొన్న పలువురు పట్టణ భాజపా నాయకులు..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**పట్టణంలోని దేశానికి స్వాతంత్ర్యం తీసుకు వచ్చిన మహానుభావులను,తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలిపెట్టి మనందరికీ స్వేచ్ఛ వాయువులను ప్రసాదించిన సమరయోధులను స్మరించుకోవడం మన బాధ్యత అని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,నియోజకవర్గ ఇన్చార్జి అందె బాబయ్య అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా కార్యక్రమానికి భాజపా షాద్ నగర్ పట్టణ అధ్యక్షుడు కోరమోని హరీభూషణ్ పటేల్ అధ్యక్షతన స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాల శుద్ధి కార్యక్రమం ఈరోజు షాద్ నగర్ మున్సిపాలిటీలోని జానంపేటలో సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద ప్రారంభమైంది. అనంతరం పట్టణంలోని వివిధ విగ్రహాల వద్ద కూడా శుద్ధి కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమం 15 ఆగస్టు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముందస్తు ఏర్పాట్లలో భాగంగా చేపట్టబడింది. కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు, నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.
కార్యక్రమానికి షాద్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గం తిరంగా యాత్ర ఇన్‌ఛార్జ్ చెట్ల వెంకటేష్ నేతృత్వంలో,భూత్ అధ్యక్షుడు ఆంజనేయులు మరియు శక్తి కేంద్రం ఇన్‌ఛార్జ్ మఠం ఋషికేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలను ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహానుభావుల త్యాగాలను స్మరించుకోవడం మన అందరి బాధ్యత.విగ్రహాల శుద్ధి కేవలం శారీరక శుభ్రత మాత్రమే కాదు,వారి ఆలోచనల పట్ల మన గౌరవానికి



ప్రతీక అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి ప్యాట అశోక్,వంశీ కృష్ణ,అసెంబ్లీ ఓబీసీ మోర్చా కన్వీనర్ మాల్చలం మురళి, జంబుల నర్సిములు,కాసోజు శివ లీగల్ అడ్వైజర్,మంగవిజయ్, శివశంకర్,గుడాల రమేష్,శ్రీనాథ్, మనోహర్,రామకృష్ణ మరియు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాల వద్ద పూలమాలలు సమర్పించి,శుభ్రపరిచే పనుల్లో పాల్గొన్నారు.

## శంషాబాద్ లోఘనంగా ఏఐఎస్ఎఫ్

## అఖిల భారత విద్యార్థి సమైక్య 90వ,వార్షికోత్సవం..

**ప్రజావినికిడి,(శంషాబాద్):** మండల కేంద్రంలో రంగారెడ్డి జిల్లా ఏఐఎస్ఎఫ్ సహాయ కార్యదర్శి కె.శివ(శంషాబాద్ ఇంచార్జ్) ఆధ్వర్యంలో 90వ,వార్షికోత్సవ దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది.ఈ యొక్క ఏఐఎస్ఎఫ్ 90వ, వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గ్యార క్రాంతి కుమార్ హాజరై ఏఐఎస్ఎఫ్ జెండా ఆవిష్కరించడం జరిగింది.అనంతరం మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ దేశ స్వాతంత్రమే లక్ష్యంగా దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘంగా ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో మహానగరంలో భగత్ సింగ్,రాజ్ గుర్,సుఖ్ దేవ్,ఆజాద్ ల ఇంకా ఎందరో వీరుల ఆశయ సాధన కోసం బబృద్దీన్,ప్రేమ్ నారాయణ భార్గవ్ ల నాయకత్వాన 1936 ఆగస్టు12న ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించింది.బ్రిటీష్ సామ్రాజ్యవాదుల బానిసచేర నుంచి మాతృభూమి విముక్తి కై సాగిన వీరోచిత స్వాతంత్ర్య ఉద్యమంలో పొత్తిళ్లలోనే పిడికిళ్లు బిగించి స్వాతంత్ర్యము మా జన్మహక్కు అని మా అంతం చూసిన స్వాతంత్ర్యోద్యమ పంతం వీడం అంటూ నినదించి, భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని,భరతమాత బానిస సంకెళ్ళ నుంచి విముక్తి కావాలని ఎందరో విద్యార్థుల విప్లవ కిషోరులను బలిదానం చేసిన ఘనమైన చరిత్ర కలిగిన దేశములోనే ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ ఫ్..
పోరాటాలు,త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటైన ఈ విద్యార్థి సంఘం



స్వాతంత్ర్యనంతరంప్రభుత్వ విద్యా పరిరక్షణకై,శాస్త్రీయ విద్య,కామన్ విద్యావిధానం అమలుపై నిరంతరం పోరాటాలు సాగిస్తూ 89 సంవత్సరాలుగా విద్యార్థుల శ్రేయస్సు కోసం అశేష త్యాగాలు చేస్తూ ఆవిర్భావం నాటి నుంచి నేటి వరకు గల్లి నుండి డిల్లీ వరకు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలే ఊపిరిగా పోరాటాలే ప్రాణంగా -విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా చదువుతూ పోరాడుతాం.. చదువుకై పోరాడుతాం అంటూ తెలంగాణ రైతాంగ పోరాటంలో, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని వీరోచిత పోరాటం,18 సంవత్సరములకు ఓటుహక్కు ఉద్యమం,బి ఈడి లో బికం విద్యార్థులకు అవకాశం,మలిదశ తెలంగాణ పోరాటంలో,హాస్టళ్ల సమస్యలపై,విద్య వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకులపై అలుపెరుగని సమరశీల పోరాటాలు చేసి దేశంలో ఎన్నో విజయాలు సాధించింది ఏఐఎస్ ఎఫ్ అని శాస్త్రీయ సోషలిజం తన గమ్యంగా,ప్రభుత్వ విద్యను, సెక్యులరిజాన్ని,ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడం తన కర్తవ్యమని, సమరశీల విద్యార్థి ఉద్యమాల నిర్మాణంలో నిమగ్నమైన అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్ %శ్రీ%) 89 వసంతాలు పూర్తిచేసుకుని 90వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పూర్వ విద్యార్థి నాయకులకు,నాయకులకు, కార్యకర్తలకు,విద్యార్థిని విద్యార్థులకు,మిత్రులకు 90వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడంలో విఫలమైందని ప్రభుత్వ విద్యాలయాల అభివృద్ధి లేదని,అనేగా హాస్టల్స్ కూలిపోతున్నాయని మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని, గురుకులాల్లో విద్యార్థులు ప్రాణాలను కోల్పోతున్నా ప్రభుత్వం వారిపై ఖచ్చితమైన సమాధానం ఇవ్వలేక పోతుంది ఈ విషయంలో ప్రభుత్వం వెనుకడుగు వేస్తుంది. స్కాలర్షిప్ల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఇకనైనా ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ప్రత్యేక మంత్రిని నియమించాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మారెడ్డి,అమీర్,వినోద్,చందు,నరేష్,హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# నందిగామ, భానూర్,క్యాసారం గ్రామాలను ఇస్నాపూర్ మున్సిపాలిటీలో విలీనం చేయండి..

**ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, పాలిటెక్నిక్ కళాశాలలకు త్వరితగతిన భూమి కేటాయింపులు చేయండి.**

**పాశమైలారం పరిధిలో కుంటలను కబ్జాల నుండి కాపాడండి -జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను కోరిన ఎమ్మెల్యే జిఎంఆర్**

**ప్రజావినికిడి,(పటాన్చెరు):**
పటాన్చెరు మండల పరిధిలోని భానూరు, నందిగామ,క్యాసారం గ్రామపంచాయతీలను సమగ్ర అభివృద్ధి కోసం ఇస్నాపూర్ మున్సిపాలిటీలో విలీనం చేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్యను పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.
మంగళవారం సాయంత్రం సంగారెడ్డి లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ తో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై కలెక్టర్ తో చర్చించారు.ప్రధానంగా ప్రభుత్వం ఇటీవల పటాన్చెరు నియోజకవర్గం పరిధిలో ఇంద్రేశం, జిన్నారం కేంద్రాలుగా నూతన మున్సిపాలిటీలను ఏర్పాటు చేయడంతో పాటు..వీటి పరిధిలోని గ్రామాలను డీ నోటిఫికేషన్ చేస్తూ గెజిట్ విడుదల చేసిందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ నేపథ్యంలో పటాన్చెరు మండల పరిషత్ పరిధిలోని మొత్తం 19 గ్రామపంచాయతీలలో భానూరు,నందిగామ, క్యాసారం గ్రామాలు మాత్రమే మండల పరిధిలో మిగిలిపోయాయని తెలిపారు.మిగిలిన గ్రామాలు ఇస్నాపూర్, ఇంద్రేశం మున్సిపాలిటీల పరిధిలోకి వెళ్ళాయని పేర్కొన్నారు.పైన పేర్కొన్న మూడు గ్రామాలు మరింత అభివృద్ధి,మెరుగైన పరిపాలన సౌలభ్యం కోసం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో విలీనం చేయాలని కోరారు.ఇందుకు సంబంధించిన ప్రక్రియను వెంటనే



ప్రారంభించాలని కోరారు.గతంలో కోరిన విధంగా నియోజకవర్గానికి నూతనంగా మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవనాల నిర్మాణం కోసం పటాన్చెరు రెవెన్యూ పరిధిలోని పోచారం గ్రామ పరిధిలో గల సర్వే నంబర్ 69లో త్వరితగతిన భూమి కేటాయింపులు చేయాలని మరోమారు విజ్ఞప్తి చేశారు.ఈ విద్యా సంవత్సరం నుండి పాలిటెక్నిక్ కళాశాలకు సంబంధించిన తరగతులు పటాన్చెరువు పట్టణంలోని డిగ్రీ కళాశాల భవనంలో ప్రారంభమయ్యాయని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.వచ్చే విద్యా సంవత్సరం లోపు భవన నిర్మాణాలు పూర్తయితే విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కోసం ప్రభుత్వం ఇప్పటికే 200 కోట్ల రూపాయలు నిధులు కేటాయించడంతో భూమి కేటాయించిన వెంటనే పనులు ప్రారంభించవచ్చని పేర్కొన్నారు.
ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని పాశమైలారం గ్రామ పరిధిలో గల కొత్త కుంట,పాపాయిగూడ కుంట,గొల్లవానికుంట, ఉబ్బాని కుంట, వడ్లవానికుంట, ఆరోటోని కుంటల పరిధిలోని 39 ఎకరాల ఆరు గంటల భూమి పూర్తిగా ఆక్రములకు గురైందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కుంటలు ఆక్రమణలకు గురి కావడం మూలంగా వీటిపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకార కుటుంబాలు స్థానిక పరిశ్రమలలో కూలీలుగా పనిచేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే ఆరు కుంటల పరిధిలో ఆక్రమణలు తొలగించి చేపల పెంపకానికి అనువుగా తీర్చిదిద్దాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఇదే అంశంపై ఇప్పటికే హైడ్రా కమిషనర్ తో పాటు,నీటిపారుదల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ అధికారులకు సైతం విన్నవించడం జరిగిందని తెలిపారు.ఇందుకు సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య త్వరలోనే భూమి కేటాయింపులపై నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. పాశమైలారం గ్రామ పరిధిలో కుంటల అక్రమలపై వెంటనే విచారణ చేపడతామని తెలిపారు.

# నిన్నటి స్వప్నం.. నేడు నిశ్శబ్దం..

**ప్రగతి గతి ఇంతే.. నిధులు గల్లంతే..**

**డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపకం అంతేనా..?**

**బాగు చేయడానికి తెచ్చిన 7కోట్ల సొమ్ము బకాయిల ఖాతాలోకి..**

**డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద మరో మరమ్మత్తులకు బ్రేక్..**

**గత సర్కారు వల్లనే ఈ దుస్థితి అంటున్న ఎమ్మెల్యే శంకర్..**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):** నిన్నటి స్వప్నం నేడు నిశ్శబ్దం..నాలుగేళ్ల క్రితం నిలిచిన ఇండ్లు... ఆశల సౌధాలు అసంపూర్ణపు వెలుగులు...10 ఇండ్లు కూడా చేరలేదు గమ్యం..పంపకాలకు సిద్ధంగా ఉన్న పంచ లేకపోయింది గత ప్రభుత్వం... మరమ్మత్తు పనులు చేసి అందజేద్దామనుకుంటుంది నేటి ప్రభుత్వం...కానీ బకాయిల ఊబిలో నిధులన్నీ చిక్కుకొని నిర్మాణపు ఆశలన్నీ నేడు కుప్పకూలిపోతున్నాయి..కళ్ళముందు కదులుతున్న కన్నీటి కథ...డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిశ్శబ్ద వ్యధ ఇది. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం పూర్తిచేసుకుని నాలుగేండ్లు అయ్యింది. పట్టుమని పది ఇల్లు కూడా గత సర్కార్ పంచలేదు.. ప్రస్తుత సర్కారు కూడా చేతులెత్తేసినట్లయింది. దీనికి కారణం బాగుచేద్దామని తెచ్చిన నిధులు బకాయిల ఖాతాల్లోకి వెళ్లడమే.. దీనితో గత ప్రభుత్వ తీరుపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మండిపడ్డారు.అసలు విషయంలోకి వెళితే..

### ఇది అసలు..

నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లక్ష్యంగా గత కేసిఆర్ ప్రభుత్వం నిర్మాణాలు చేపట్టింది.కానీ ఆ ఇండ్లు అసంపూర్ణపు వెలుగులతో నిరుపేదలకు అందని ద్రాక్షగా నిలిచిపోయాయి.గత ప్రభుత్వం చేపట్టిన పథకంలో షాద్ నగర్ నియోజకవర్గానికి 1720 ఇండ్లు మంజూరయ్యాయి. వీటిలో 1300 కు పైగా ఇండ్లు పట్టణ శివారులోని ప్రశాంత్ నగర్ కాలనీ శివారులో ఉన్నాయి. 85.68 కోట్ల అంచనాలతో 2018లో నిర్మించే తలపెట్టిన



ఈ ఇండ్లను 2021 నాటికే పూర్తి చేశారు.అయితే గత ప్రభుత్వం ఈ ఇండ్లను పంచకుండా జాప్యం చేసింది.2023 ఎన్నికలకు ముందు ఇక్కడికి వచ్చిన మంత్రి కేటీఆర్ నామమాత్రంగా ఓ పదిమందికి మాత్రం ఇంటి పట్టాలు ఇచ్చారు.మిగతావి ఎన్నికల అనంతరం ఇస్తామని చెప్పారు. ఆ తర్వాత కెసిఆర్ ప్రభుత్వం పోవడం, కాంగ్రెస్ ప్రభుత్వం రావడం జరిగాయి. కట్ చేస్తే..

### ఇది కొసరు..

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి నప్పటినుంచి ఈ ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వాలంటూ డిమాండ్ పెరుగుతూ వస్తుంది.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జిల్లా కలెక్టర్ ను పిలిపించి ఇండ్లను పరిశీలించి తాగునీరు, రహదారులు, పగిలిపోయిన తలుపులు,కిటికీల మరమ్మత్తు నిమిత్తం రూ.7కోట్లు మంజూరు చేయించారు.అయితే తాజాగా తెలిసిన సమాచారం ఏంటంటే గతంలో గుత్తే దారులకు బాకీ పడ్డ డబ్బులు గత ప్రభుత్వ హయాంలో చెల్లించకపోవడంతో వచ్చిన నిధులన్నీ బాకీల ఖాతాలోకి వెళ్లిపోయారు.దీనితో ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి.దీనిపై మీడియా అడిగిన ప్రశ్నకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పందిస్తూ అది నిజమేనని ధ్రువీకరించారు.గత ప్రభుత్వం బిల్లులు సరిగ్గా







చెల్లించకపోవడం వల్ల ఈ సమస్య ఎదురయిందని ఆయన అన్నారు. త్వరలో మరిన్ని నిధులు మంజూరు చేసి ఈ ఇండ్లను అందుబాటులోకి తెస్తామని స్పష్టం చేశారు.

# మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ని హత్య చేసే ప్రయత్నం చేసిన కాంగ్రెస్ గుండాలు

**ప్రజావినికిడి,(శంకరంపేట):**
శంకరంపేట్ (ఏ) మండలంలో ఈరోజు సాయంత్రం పలు సీఎంఆర్ చెక్కులను పంపిణీ చేసి స్థానిక మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ ఇంటి వద్దకు చేరుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి మాజీ ఎంపీపీ పై కర్రలు ఇనుప రాడ్లతో వారి కారు పైకి సుమారు 50 మంది కాంగ్రెస్ గుండాలు ఒకేసారి ఎగబడి మాజీ ఎమ్మెల్యే ని అలాగే మాజీ ఎంపీపీ ని హత్య చేసే ప్రయత్నం చేశారు.
బిడ్డ కాంగ్రెస్ నాయకుల్లారా నారాయణఖేడ్ నియోజకవర్గం శంకరంపేట మండలంలో టిఆర్ఎస్ పార్టీ పైన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి పైన పెరుగుతున్న ఆదరణను సహించలేక వ్యక్తిగత దాడులకు దిగుతున్నారు.
మాకు వ్యక్తిగత దారులకు దిగడం చేతకాక కాదు మా కార్యకర్తలు మేము నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఉండాలని కోరుకొని ఎలాంటి దాడులకు గొడవలకు పాలుపడటం లేదు.
దాని అలుసుగా భావించి మీరు అభివృద్ధి చేయడం



చేతగాక మీరు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడం చేతకాక.
మేము ఈ నియోజకవర్గ ప్రజలకు అన్ని విధాల అండగా ఉంటూ మీకంటే ఎక్కువగా వారికి సేవలు చేస్తున్న దాన్ని మరియు మిమ్మల్ని అనుక్షణం ప్రశ్నిస్తూ మీ దుర్మార్గాలను ఎండగడుతున్న దానిని జీర్ణించుకోలేక మాపై వ్యక్తిగత భౌతిక దాడులకు దిగడం సరికాదని హెచ్చరిస్తున్నాము.
మేము గాని మా టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గాని వ్యక్తిగత దాడులకు దిగితే బిడ్డ కాంగ్రెస్ నాయకుల్లారా ఏ ఒక్కరు కూడా మీ ఊర్లలో నీ గల్లీలో తిరగలేరని హెచ్చరిస్తున్నాము తస్మాత్ జాగ్రత్త.



మీకు దమ్ముంటే మీకు శాతనైతే నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపించండి అంతేగాని మాజీ ఎమ్మెల్యే పైన వ్యక్తిగతంగా దాడులకు దిగితే దానికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అని హెచ్చరిస్తున్నాం.
అలాగే మంగళవారం రోజు పోలీస్ వారు సమయానికి చేరుకోకపోతే మాజీ ఎమ్మెల్యే మాజీ ఎంపీపీ ప్రాణాలతో బయటపడి వారు కాదు దీనికి ప్రత్యక్ష సాక్షులు అక్కడున్న పోలీసులు కాబట్టి పోలీసు వారు ఈ చర్యను ప్రత్యక్షంగా చూశారు కాబట్టి చర్యకు పాల్పడిన వారిపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము అని అన్నారు.

## ఎమ్మెల్సీ డా.అంజి రెడ్డి.. సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి.. రేజింతల్ సిద్ధివినాయక దేవస్థానం లో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు..



**ప్రజావినికిడి,(సంగారెడ్డి):**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం నాల్కల్ మండల్ రేజింతల్ సిద్ధి వినాయక టెంపుల్ లో అంగారకీ సంకటహర చతుర్థి మహోత్సవం సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఉమ్మడి మెదక్ నిజాంబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ డా.అంజి రెడ్డి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి. రేజింతల్ సిద్ధివినాయక దేవస్థానం లో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నేలకల్ మండల అధ్యక్షులు మల్లేష్,జహీరాబాద్ నాయకులు గొల్ల భాస్కర్ యాదవ్,రమేష్ రెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ లో గ్యాంగ్ వార్...



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న విద్యార్థులు..శుక్రవారం రోజు ఘటన..ఆలోస్యంగా వెలుగులోకి..కొట్టుకున్న వాళ్లంతా అవినాష్ కాలేజి విద్యార్థులు..తరుచు గోడవలతో ఇబ్బందులు పడుతున్న ఎల్బీనగర్ ప్రజలు..ఒక గ్యాంగ్ పై మరో గ్యాంగ్ దాడి చేసుకొని దృశ్యాలు..సిసి ఫోటేజ్ లో రికార్డ్ అయ్యాయి..గ్యాంగ్ వార్ పై ఎల్బీనగర్ పోలీసులు కేసులు నమోదు..మొత్తం 15మందిపై ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

## సీ.ఎం.రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలకు లబ్ది: సుదీర్ రెడ్డి..

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
హయత్ నగర్ డివిజన్ పరిధిలోని షిరిడీ నగర్ నందు నివాసం ఉండే రాఘవేంద్ర కిడ్నీ సమస్యలకు సంబంధించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో అయితే వారి యొక్క ఆర్థిక స్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డిని సంప్రదించారు.వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి 2,00,000(రెండు లక్షల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ, పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో బాధితుడి బావ లింగస్వామి పాల్గొన్నారు.



బాధితుడు రాఘవేంద్ర కు 2,00,000 రూపాయల ఎల్.ఓ.సీ.ఆందజేస్తున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి

## బి.యన్. రెడ్డి నగర్ డివిజన్ సమస్యల పరిష్కారానికి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ కు వినతి..

**-జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి..**

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ సమస్యల పరిష్కారానికి మరియు అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని మంగళవారం రోజు జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఐఎఎస్ కు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్లలో నూతనంగా ఏర్పడిన కాలనీలకు మౌలిక సదుపాయాలు కాలనీలలో నూతన రోడ్లు,పార్కల స్థలాలకు ప్రహరి గోడలు,సంక్షేమ సంఘం భవనాలకు మరియు డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ కమీషనర్ ని కోరడం జరిగింది. సాహనుకూలంగా స్పందించిన కమిషనర్ డివిజన్ అభివృద్ధికి అతి త్వరలోనే ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.



# గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా ఆస్పత్రి

## ఆపాలంటూ హైకోర్టులో పిటిషన్

## ప్రభుత్వానికి కోర్టు నోటీసులు

హైదరాబాద్,**ఆగస్టు 12** గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం సరికాదంటూ ఓ వ్యక్తి హైకోర్టును ఆశ్రయించారు. దీంతో హైకోర్టు ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. ఉస్మానియా జనరల్ ఆస్పత్రిని గోషామహల్ స్టేడియానికి తరలింపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. గోషామహల్ స్టేడియంలో కొత్త భవనం నిర్మించి ఉస్మానియా ఆస్పత్రిని అక్కడికి తరలించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ రాము అనే వ్యక్తి హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. స్టేడియానికి చెందిన స్థలాన్ని ఆస్పత్రి కోసం బదలాయిస్తూ తీసుకున్న నిర్ణయం ఏకపక్షమని, పట్టణ ప్రాంతాల అభివృద్ధి చట్టాలకు విరుద్ధమని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఆ స్టేడియంలో పాఠశాల ఉందని, విద్యార్థులకు చెందిన ఆటస్థలంలో ఆస్పత్రి నిర్మాణం సరికాదన్నారు. ప్రస్తుతం మైదానం కూల్చివేత పనులు జరుగుతున్నాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అక్కడ ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులను ఇతర పాఠశాలల్లో సర్దుబాటు-చేసినట్లు- అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి కోర్టుకు తెలిపారు. పేదలకు వైద్య సదుపాయం అందించడానికే ఆస్పత్రి నిర్మాణం జరుగుతోందన్నారు. ఎంత స్థలంలో నిర్మాణం చేపడుతున్నారని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. ఎంత స్థలంలో కడుతున్నాం.. ఎంత ఖాళీ స్థలం ఉంటుంది తదితర పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయడానికి గడువు కావాలని ఏజీ కోరారు. దీనికి అనుమతిస్తూ విచారణను సెప్టెంబర్ 26కు వాయిదా వేసింది. ఆలోగా ఆస్పత్రి తరలింపునకు సంబంధించి పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.

# ఫ్రీడమ్ ఫైటర్స్ పెన్షన్ కేసుల పరిష్కారం

## ఎనిమీ ప్రాపర్టీ ఆస్తులు గుర్తించి తగు చర్యలు

## ఉన్నతాధికారులతో సమీక్షించిన కేంద్రమంత్రి బండి సంజయ్

న్యూఢిల్లీ,**ఆగస్టు 12** నెలాఖరులోపు స్వాతంత్ర్య సమరయోధుల పింఛను కేసులను పరిష్కరిం చాలని అధికారులను కేంద్రమంత్రి బండి సంజయ్ ఆదేశించారు. సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించిన ఆయన.. దీనిపై తక్షణమే సర్వే చేయాలని ఆదేశించారు. దేశవ్యాప్తంగా 12,800 ఎనిమీ ప్రాపర్టీస్ ఉన్నాయని కేంద్రమంత్రికి అధికారులు తెలిపారు. 600కుపైగా ప్రాపర్టీస్ వేలందశలో ఉన్నాయని వివరించారు. వేలం వేసిన ఆస్తుల ద్వారా ప్రభుత్వానికి రూ.107 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. పెండింగ్ ఫైళ్లను వేగంగా క్లియర్ చేసిన అధికారులను కేంద్రమంత్రి అభినందించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన కార్యాలయంలో పునరావాస విభాగంసీనియర్ అధికారులు, ఇండియాలో శత్రు ఆస్తుల సంరక్ష అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్లు, శత్రు ఆస్తుల ఆర్థికీకరణ, శరణార్థుల పునరావాసలపై అధికారులు కేంద్ర మంత్రికి సమగ్ర నివేదిక అందజేశారు. స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్ కేసులను ఈ నెలాఖరులోపు పరిష్కరించాలని బండి సంజయ్ అధికారులను ఆదేశించారు. దేశవ్యాప్తంగా 12,800 ఎనిమీ ఆస్తులున్నాయని అధికారులు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు వివరించారు. 600లకుపైగా ఎనిమీ ప్రాపర్టీస్ వేలం దశలో ఉన్నాయని తెలిపారు. ఫ్రీడం ఫైటర్స్ పెన్షన్ కేసులను పరిష్కరించి, ఎనిమీ ఆస్తులపై తక్షణమే సర్వే చేయించాలని ఆయన అధికారులకు సూచించారు. తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. దేశవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఎనిమీ ప్రాపర్టీస్ సమస్యలను పరిష్కరించేందుకు సర్వేను వేగవంతం చేయాలని ఆయన చెప్పుకొచ్చారు.

# వ్యవసాయ యూనివర్సిటీ హాస్టల్ లో విద్యార్థి ఆత్మహత్య

**రాజేంద్రనగర్: ఆగస్టు 12**

అనుమానాస్పస్థితిలో అగ్రికల్చర్ బీఎస్సీ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తోటి విద్యార్థులను, వ్యవసాయ కళాశాల అధ్యాపకులను కలచివేసిన సంఘటన రాజేంద్రనగర్ లో చోటుచేసుకుంది. విశ్వసనీయ సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అగ్రికల్చర్ బీఎస్సీ మూడవ సంవత్సరం చదువుతున్న రిత్విక్ రాజ్ ఈరోజు తోటి విద్యార్థులతో పాటు రాత్రి భోజనం చేసిన తర్వాత బయటకు రాలేదు. ప్రతిరోజు విద్యార్థులు రాత్రి భోజనం అనంతరం కొద్దిసేపు బయట వాకింగ్ చేస్తుంటారు అని తెలిసింది.అయితే రిత్విక్ రాజ్ మాత్రం తనతోటి విద్యార్థులతో పాటు రాత్రి భోజనానంతరం బయటకు రాలేదు. అతను కొన్ని సబ్జెక్టులలో తప్పడంతో కాలేజీ నిబంధనల ప్రకారం ఆరు నెలల పాటు వెనక్కు వెళ్లాల్సి ఉంటుందని సమాచారం. ఈ నేపథ్యంలో ఈ విషయం తెలుసుకున్న రిత్విక్ రాజ్ తీవ్ర మనస్థాపానికి గురై హాస్టల్లోని గదిలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తుంది. రుత్విక్ రాజ్ నగరంలోని నాగోల్ కు చెందిన వాడిగా సమాచారం. అగ్రి కల్చర్ బీఎస్సీ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలుసుకున్న విశ్వవిద్యాలయంలో వివిధ వివిధ కోర్సులలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని, విద్యార్థులు తీవ్ర భయాందోళనకు లోనట్లుగా సమాచారం. మిగతా వివరాలు, ఆత్మహత్యకుల అసలు కారణాలు తెలియాల్సి ఉంది.

# ఏపీకి సెమీ కండక్టర్ పరిశ్రమ...

- కేంద్రం నిర్ణయంపై సీఎం చంద్రబాబు హర్షం



ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో ఒక కీలక ముందడుగు పడింది. రాష్ట్రంలో సెమీ కండక్టర్ యూనిట్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. కేంద్ర కేబినెట్ తీసుకున్న ఈ కీలక నిర్ణయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్ర ఎలక్ట్రానిక్స్ తయారీ రంగానికి కొత్త ఊపు వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.
వివరాల్లోకి వెళితే, దక్షిణ కొరియాకు చెందిన ప్రముఖ సంస్థ 'అపాక్ట్ కంపెనీ లిమిటెడ్' ఆంధ్రప్రదేశ్‌లో ఈ సెమీ కండక్టర్ యూనిట్‌ను నెలకొల్పనుంది. ఇందుకోసం కంపెనీ సుమారు రూ. 468 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్లాంట్‌లో మొబైల్ ఫోన్లు, సెట్-టాప్ బాక్సులు, ఆటోమోటివ్ ఈసీయూలు, గృహ వినియోగ ఎలక్ట్రానిక్ పరికరాలకు అవసరమైన సెమీ కండక్టర్ చిప్స్‌ను ఉత్పత్తి చేయనున్నారు.కేంద్ర ప్రభుత్వం ఈ యూనిట్‌ను రాష్ట్రానికి కేటాయించడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్ర ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు నేరుగా ఫోన్ చేసి మాట్లాడారు. రాష్ట్రానికి సెమీ కండక్టర్ యూనిట్‌ను మంజూరు చేసినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి తన తరఫున, రాష్ట్ర ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ పరిశ్రమ రాకతో రాష్ట్రంలో సాంకేతిక నైపుణ్యం పెరగడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని చంద్రబాబు అభిప్రాయపడ్డారు.

# ఐక్యతతోనే హక్కుల సాధన..

- అన్ని సంఘాలతో కలిసి నడిస్తేనే న్యాయం..
- మన డిమాండ్ల సాధనకు రాజకీయ జెఏసి..
- మేధావులు,మన సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం..
- స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం..
- ముదిరాజ్ ల అభ్యున్నతికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది..
- బీసీడీ నుంచి బీసీఏ లోకి మార్చేలా ముఖ్యమంత్రి ను ఒప్పిద్దాం...
- నీలం మధు ముదిరాజ్..
- టియంపిఎస్ ఆవిర్భావ సభ గ్రాండ్ సక్సెస్...
- రాష్ట్ర నలుమూలల నుంచి వేలాదిగా వచ్చిన ముదిరాజులు..
- టియంపిఎస్ లోగో ఆవిష్కరించిన నీలం..
- ఎర్ర సత్యం వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు..
- 25 మంది పిహెచ్డి స్కాలర్స్ కి ఘన సత్కారం.



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**

అన్ని ముదిరాజ్ సంఘాలు ఐక్యతతో ముందుకు సాగితేనే మన జాతి హక్కులు సాధించుకోవడం సాధ్యపడుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.
మంగళవారం హైదరాబాద్ మేడ్చల్ పరిధిలోని కండ్లకోయ నిమ్మల కన్వెన్షన్ హాల్లో జరిగిన తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి (టియంపిఎస్)
ఆవిర్భావ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముదిరాజ్ హక్కుల కోసం పోరాడిన మహానేత స్వర్గీయ ఎర్ర సత్యం వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ముదిరాజ్ సమాజానికి చెందిన పీహెచ్డీ పూర్తి చేసిన 25 మంది స్కాలర్స్ ను సత్కరించారు.
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నీలం మధు మాట్లాడుతూ, ముదిరాజ్ జాతి హక్కుల సాధనకు తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. మత్స్యకారుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా టిఎంపిఎస్ ను ఏర్పాటును తను స్వాగతిస్తున్నానని ఈ సంస్థకు తన సంపూర్ణ మద్దతు అందిస్తానని స్పష్టం చేశారు.మన ముదిరాజ్ జాతి మనుగడ కోసం మన హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంఘాలన్నీ ఒకే తాటిపైకి వచ్చి ఉద్యమించేలా టీఎంపిఎస్ చొరవ తీసుకోవాలని సూచించారు. ఐక్యమత్యంతో ముందుకు సాగితేనే మన



హక్కులని సాధించుకోవచ్చున్నారుఅందుకు ప్రతి ముదిరాజ్ బిడ్డ కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు.ఒకప్పుడు మన జాతి బిడ్డలు రాజకీయంగా ఎదగకుండా కుట్రలు చేశారని ఆ కుట్రలను చేధించుకుని మనం రాజకీయంగా ఎదగాలన్నారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో మెజార్టీగా ఉన్న ముదిరాజులు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి ఎంపీపీలుగా, జడ్పిటిసిలుగా, సర్పంచులు గా రాణించాలన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి పది నుంచి 15 మంది ఎంపీలుగా ఎమ్మెల్యేలుగా మన జాతి బిడ్డలు పోటీ చేసేలా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలన్నారు.మన హక్కుల సాధన తో పాటు రాజకీయంగా మన జాతి బిడ్డలు రాణించాలంటే రాజకీయ జేఏసీగా ఏర్పడాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.అందుకు మన జాతి మేధావులతో పాటు అన్ని సంఘాలతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించుకుని అందరి సలహాలు సూచనలతో ముందుకు సాగుదామని తెలిపారు.గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ మన ముదిరాజ్ కులాన్ని బీసీడీ నుంచి బీసీల ఎలోకి మార్చుతామని స్పష్టమైన హామీ ఇచ్చిందని గుర్తు చేశారు.తెలంగాణను పాలించిన గత ముఖ్యమంత్రి ఎన్నడు మన ముదిరాజుల అభ్యున్నతి కోసం మన హక్కుల కోసం ఏనాడు మాట్లాడలేదని ఎద్దేవా చేశారు.కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిసారి మన ముదిరాజుల అభ్యున్నతి కోసం కృషి చేయడమే కాకుండా మన బిడ్డలకు రాజకీయ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నాడని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మద్దతుతో మన ప్రధాన డిమాండ్ అయిన బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మార్చే ప్రక్రియ ను ప్రారంభించేందుకు కృషి చేస్తానన్నారు. అందుకుగాను త్వరలో మన జాతి మేధావులు, వ్యాపారులు, సంఘాలతో కలిసి ముఖ్యమంత్రిని కలుద్దామని విజ్ఞప్తి చేశారు.గీత కార్మికులలో 50 ఏళ్లు దాటిన వారికి ఇస్తున్న పెన్షన్ మాదిరిగానే మత్స్యకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి మత్స్యకారులకు పెన్షన్ అందించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టియం పిఎస్ రాష్ట్ర,జిల్లా, మండల కార్యవర్గం,వివిధ జిల్లాల మత్స్యశాఖ అధ్యక్షులు,రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన వేలాది ముదిరాజులు, తదితరులు పాల్గొన్నారు.

## సీతాఫలమండి డివిజన్ లో

# ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు..

- నకిలీ పత్రాలతో ఎండోమెంట్ భూమి స్వాహా..
- టౌన్ ప్లానింగ్ అధికారులు ఈ నిర్మాణానికి అనుమతులు ఎలా ఇచ్చారో..
- దేవదాయ శాఖ భూమిలో నిర్మాణం చేపడుతున్న అధికారులు కన్నెత్తి చూడరా.?
- స్థానికులు ఫిర్యాదు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోరా.?
- రాజకీయ నాయకుల అండదండలే టౌన్ ప్లానింగ్ అధికారులకు శ్రీరామరక్షణ..

**ప్రజావినికిడి,(సికింద్రాబాద్):**

సీతాఫలమండి డివిజన్ లో దేవాదాయ శాఖకు సంబంధించిన ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపడుతున్నారని స్థానిక ప్రజలు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ భూమిలో టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్మాణానికి అనుమతులు ఎలా ఇచ్చారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.నకిలీ పత్రాలు ఇస్తే మనమతులు ఇస్తారా వాటిని పూర్తిస్థాయిలో రెవెన్యూ,దేవాదాయ శాఖ అధికారుల తో పరిశీలించి అనుమతులు ఇవ్వరా అంటూ స్థానికులు మండిపడుతున్నారు. మున్సిపల్ అధికారులకు లంచాలు ఇస్తే నకిలీ పేపర్లు ఇస్తే అనుమతులు ఇవ్వడం సర్వసాధారంగా మారిందని
హైదరాబాద్ నడి ఒడ్డులో సికింద్రాబాద్ నియోజకవర్గంలో ప్రధాన రహదారిపై ఉన్న మైసమ్మ దేవాలయం సంబంధించిన దేవాదాయ శాఖ భూమి సర్వే నంబర్ 29 లో నకిలీ పత్రాలు సమర్పించి అక్రమ మార్గంలో అనుమతులు పొందారని ఇందులో టౌన్ ప్లానింగ్ అధికారులకు భారీ స్థాయిలో ముడుపులు అందినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నారని టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపడుతున్న అధికారులు పట్టించుకోరా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. స్థానికంగా ఉన్న వృద్ధులు ఇది కచ్చితంగా ప్రభుత్వ స్థలమేనని దీనిపై పూర్తిస్థాయిలో రెవిన్యూ దేవాదాయ శాఖ మున్సిపల్ శాఖ అధికారులు పూర్తిస్థాయి విచారణ చేపట్టి అక్రమంగా అనుమతులు పొందిన వారిపై కేసులు నమోదు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నాను. రాజకీయ నాయకుల అండదండలతో మున్సిపల్ శాఖ అధికారులకు కావలసినది అందినచో నిర్మాణాల వైపు చూడడం లేదని, రాజకీయ



నాయకుల కనుసైగల్లో టౌన్ ప్లానింగ్ అధికారులు నడుచుకుంటున్నారని ప్రభుత్వ జీతాలు తీసుకొని ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతూ తమ జేబులని నింపుకుంటున్న టౌన్ ప్లానింగ్ అధికారుల పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. దేవాదాయ శాఖ,మున్సిపల్ శాఖ అధికారులు తక్షణమే ఈ నిర్మాణం పై విచారణ చేపట్టి టౌన్ ప్లానింగ్ అధికారుల పై నిర్మాణం చేపట్టే వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వ భూములను రక్షించాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఆసియాకప్‌కు సిద్ధమవుతున్న బుమ్రా !



ఆసియాకప్ 2025 టోర్నీకి ముందు టీమిండియా అభిమానులకు గుడ్ న్యూస్. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా ఇంగ్లండ్ పర్యటనలో మూడు మ్యాచ్‌లే ఆడిన టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా.. ఆసియా కప్ 2025 టోర్నీ ఆడనున్నాడు. పనిభారం కారణంగా ఈ టోర్నీకి బుమ్రా దూరంగా ఉంటాడని ప్రచారం జరిగింది. కానీ తాజా సమాచారం ప్రకారం ఆసియాకప్ ఆడేందుకు బుమ్రా సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బుమ్రా.. ఆసియా కప్ ఆడితే వెస్టిండీస్‌తో జరిగే రెండు టెస్ట్‌ల సిరీస్‌లో తొలి మ్యాచ్ నుంచి అతనికి విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉంది.బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ నుంచి భారత క్రికెటర్ల ఫిట్‌నెస్ రిపోర్ట్స్ అందిన తర్వాత అజిత్ అగార్కర్ సారథ్యంలోని భారత సెలెక్షన్ కమిటీ ఆగస్ట్ 19, 20వ తేదీల్లో సమావేశం కానుంది. టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్.. హెర్నియా సర్జరీ నుంచి కోలుకొని ప్రాక్టీస్ కూడా మొదలుపెట్టాడు. ఇంగ్లండ్ పర్యటనలో దుమ్మురేపిన శుభ్‌మన్ గిల్ ఆసియా కప్‌తో టీ20 ఫార్మాట్‌లోకి రీఎంట్రీ ఇవ్వనున్నాడు. వైస్ కెప్టెన్సీ బాధ్యతలు కూడా స్వీకరించే అవకాశం ఉంది. ఇంగ్లండ్‌తో జరిగిన టీమిండియా ఆఖరి టీ20 సిరీస్‌కు గిల్ దూరంగా ఉన్నాడు. ఆ సిరీస్‌లో అక్షర్ పటేల్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించాడు.అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యాలతో కూడిన బ్యాటింగ్ లైనప్‌నే ఆసియాకప్‌లో కొనసాగించే అవకాశం ఉంది. కీపర్‌గా బ్యాటర్‌గా సంజూ శాంసన్ సత్తా చాటాడు. అతనికి బ్యాకప్‌గా జితేశ్ శర్మ లేదా ధ్రువ్ జురెల్‌కు అవకాశం లభించనుంది. ఎక్కువ ప్రత్యామ్నాయాలు ఉండటంతో జట్టు ఎంపిక సెలెక్టర్లకు తలనొప్పిగా మారింది.జస్‌ప్రీత్ బుమ్రా రాకతో సిరాజ్‌కు రెస్ట్ ఇవ్వనున్నారు. రెండో పేసర్‌గా అర్ష్‌దీప్ సింగ్ ఆడనుండగా.. మూడో పేసర్‌గా ప్రసిధ్ కృష్ణ, హర్షిత్ రాణాల మధ్య పోటీ నెలకొంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో 25 వికెట్లు తీసిన ప్రసిధ్ కృష్ణవైపు సెలెక్టర్లు మొగ్గు చూపవచ్చు. స్పిన్ ఆల్‌రౌండర్ల కోటాలో అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్ ఆడనుండగా.. స్పెషలిస్ట్ స్పిన్నర్లు వరుణ్ చక్రవర్తీ, కుల్దీప్ యాదవ్ ఆడనున్నారు. వన్డేల్లో కీపర్‌గా కొనసాగుతున్న కేఎల్ రాహుల్ రీఎంట్రీ ఇవ్వడం కూడా కష్టమే.జస్‌ప్రీత్ బుమ్రా రాకతో టీమిండియా బౌలింగ్ బలం పెరగనుంది. బుమ్రా వేసే నాలుగు ఓవర్లు జట్టుకు కీలకం కానున్నాయి. పొట్టి ఫార్మాట్‌లో జస్‌ప్రీత్ బుమ్రా చివరిసారిగా టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్ ఆడాడు. ఈ మ్యాచ్‌లో బుమ్రా(2/18) తన ప్రదర్శనతో మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. ఐపీఎల్‌లోనూ బుమ్రా మెరుగైన ప్రదర్శనే చేశాడు.

## అత్యుత్తమంగా పర్ఫార్మెన్స్ ఇస్తుంతన్నంత వరకు

# రోహిత్, విరాట్‌లకు ఢోకా లేదు

## టీమ్‌ఇండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్




టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వన్డే కెరీర్ ఫ్యూచర్ గురించి కొన్ని రోజులుగా తీవ్ర చర్చ జరుగుతోంది. అయితే ఈ ఇద్దరూ 2027 వరల్డ్‌కప్‌లో ఆడాలనుకుంటున్నప్పటికీ, దీనిపై బీసీసీఐ సుముఖంగా లేదని వార్తలు వస్తున్నాయి. 2025 ఆక్టోబర్‌లో జరగనున్న ఆస్ట్రేలియా సిరీసే ఆఖరిదని ప్రచారం కూడా జరుగుతోంది. అయితే హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తాజా కామెంట్స్ ఆసక్తి రేపుతున్నాయి. రోహిత్, విరాట్ వన్డే ఫ్యూచర్‌పై విలేకరులు అడిగిన ప్రశ్నకు గౌతమ్ గంభీర్ నేరుగా కాకపోయినా, పరోక్షంగా సమాధానమిచ్చాడు. 2027 వన్డే వరల్డ్‌కప్‌కు ఇంకా చాలా సమయం ఉందని, ఈ మెగా టోర్నీకంటే ముందు 2026 టీ20 ప్రపంచకప్ ఉంటుందని చెప్పాడు. ప్రస్తుతం తమ ముందున్న లక్ష్యం కూడా అదేనన్నాడు. అయితే ఫామ్‌లో ఉండి, వీలైనన్ని ఎక్కువ పరుగులు చేసినంత వరకు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీకు ఎలాంటి ఢోకా ఉండదని తెలుస్తోంది. “వన్డే వరల్డ్ కప్ కంటే ముందు టీ20 ప్రపంచకప్ జరగనుంది. ఇది చాలా పెద్ద టోర్నమెంట్. కాబట్టి ప్రస్తుతం మా దృష్టి మొత్తం దానిపైనే ఉంది. 2027లో జరగనున్న వన్డే వరల్డ్ కప్‌కు ఇంకా రెండున్నరేళ్ల టైమ్ ఉంది. అయితే అత్యుత్తమంగా పర్ఫార్మెన్స్ ఇస్తుంతన్నంత వరకు వయసు అనేది ఓ సంఖ్య మాత్రమే అని నేను ఎప్పుడూ చెబుతుంటా” అని గంభీర్ అన్నాడు. కాగా, ఈ ఏడాది ముగిసేలోపు టీమ్‌ఇండియా ఆరు వన్డే మ్యాచ్‌లు ఆడనుంది. అక్టోబర్‌లో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్‌లో మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. ఆ తర్వాత నవంబర్‌లో సౌతాఫ్రికాతోనూ మూడు వన్డేల సిరీస్‌లో పాల్గొననుంది. ఇలా టీమ్‌ఇండియాకు 2025లో మొత్తం ఆరు వన్డే మ్యాచ్‌లు ఉన్నాయి. ఈ సిరీస్‌ల్లో రోహిత్, విరాట్ దాదాపు బరిలోకి దిగడం ఖాయమే. అయితే ఈ సిరీస్‌ల్లో ప్రదర్శన ఆధారంగానే రోహిత్, విరాట్ ఫ్యూచర్ ఆధారపడి ఉంటుందని విశ్లేషకులు అంటున్నారు.

# త్వరలో సల్మాన్ కొత్త ఐపీఎల్ టీమ్




క్రికెట్, బాలీవుడ్ మధ్య చాలా కాలం నుంచి మంచి అనుబంధం ఉంది. ఐపీఎల్ దీనిని మరింత బలోపేతం చేసింది. బాలీవుడ్ స్టార్స్ అయిన షారుఖ్ ఖాన్, ప్రీతి జింటా చాలా కాలం నుంచి ఐపీఎల్ ఫ్రాంచైజీలైన కేకేఆర్, పంజాబ్ కింగ్స్‌కు యజమానులుగా ఉన్నారు. ఒకానొక సమయంలో శిల్పా శెట్టి కూడా రాజస్థాన్ రాయల్స్ జట్టుకు భాగస్వామిగా ఉన్నారు. అయితే, ఇటీవల సల్మాన్ ఖాన్‌ను కూడా ఐపీఎల్‌లో టీమ్ ఎందుకు కొనకూడదు అని అడిగితే, ఆయన ఇచ్చిన సమాధానం ఆశ్చర్యపరిచింది. ముంబైలో జరిగిన ఒక కార్యక్రమంలో సల్మాన్ ఖాన్‌ను మీరు ఎప్పుడైనా ఐపీఎల్‌లో టీమ్ కొనాలనుకుంటున్నారా అని అడిగారు. దీనికి సల్మాన్ స్పందిస్తూ.. ఐపీఎల్‌కు ఇప్పుడు మేము చాలా ముసలివాళ్లం అయ్యామని నవ్వుతూ సమాధానం చెప్పారు. కాగా, ఈ సంవత్సరం సల్మాన్ ఖాన్ ఐఎస్‌పీఎల్ (ఇండియన్ స్ట్రీట్ ప్రీమియర్ లీగ్) లో ఢిల్లీ ఫ్రాంచైజీకి యజమానిగా మారారు. ఐపీఎల్ మొదటి సీజన్ అయిన 2008లోనే తాను ఒక జట్టుకు యజమానిగా మారే అవకాశం వచ్చిందని సల్మాన్ ఖాన్ వెల్లడించారు. కానీ, ఆ ఆఫర్‌ను తిరస్కరించినట్లు తెలిపారు. ఆ సమయంలోనే నాకు ఐపీఎల్ ఆఫర్ వచ్చింది. కానీ నేను తీసుకోలేదు. దీని గురించి నేను ఇప్పుడు బాధపడటం లేదు, సంతోషంగా ఉన్నానని సల్మాన్ ఖాన్ అన్నారు. షారుఖ్ ఖాన్ కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) ఫ్రాంచైజీలో 55 శాతం వాటాలు కలిగి ఉన్నారు. మిగిలిన 45 శాతం వాటాలు జూహీ చావ్లా భర్త జై మెహతాకు చెందిన మెహతా గ్రూప్ వద్ద ఉన్నాయి. ప్రీతి జింటా 2008 నుంచి పంజాబ్ కింగ్స్ జట్టుకు భాగస్వామిగా ఉన్నారు. ఆమెకు ఆ జట్టులో 23 శాతం వాటాలు ఉన్నాయి. శిల్పా శెట్టి, ఆమె భర్త రాజ్ కుంద్రా 2009లో రాజస్థాన్ రాయల్స్‌లో 11.9 శాతం వాటాలు కొనుగోలు చేశారు. ఈ వాటాలు 2015 వరకు వారి దగ్గరే ఉన్నాయి. అక్షయ్ కుమార్ ఏ జట్టుకు యజమాని కానప్పటికీ, చాలా ఏళ్ల క్రితం ఢిల్లీ డేర్‌డెవిల్స్‌తో (ఇప్పుడు ఢిల్లీ క్యాపిటల్స్) మూడు సంవత్సరాల ఒప్పందం కుదుర్చుకున్నారు. నష్టాలను తగ్గించుకోవడానికి ఢిల్లీ ఈ ఒప్పందం చేసుకుంది.




# ఈ ఏడాది టీమిండియా పూర్తి షెడ్యూల్ విడుదల

ఆసియా కప్ కోసం క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈసారి ఆసియా కప్ యూఏఈలో సెప్టెంబర్ 9 నుండి 28 వరకు జరగనుంది. భారత క్రికెట్ జట్టు గ్రూప్ Aలో పాకిస్తాన్‌తో తలపడనుంది. ఇదే గ్రూపులో ఒమన్, యూఏఈ కూడా ఉన్నాయి. అంటే, సూపర్ 4కి భారత్, పాక్ అర్హత సాధించే బలమైన జట్లుగా ఉన్నాయి. ఒకవేళ సూపర్ 4కు చేరినా, మరోసారి భారత్, పాక్ మధ్య మ్యాచ్ జరగనుంది. మరోవైపు సెప్టెంబర్‌లోనే మహిళల ప్రపంచ కప్ కూడా ప్రారంభం కానుంది. ఈ సంవత్సరం టీమ్ ఇండియా పూర్తి షెడ్యూల్, మ్యాచ్‌ల వివరాలు ఇక్కడ అందిస్తున్నాం. ఆసియా కప్‌లో మొత్తం 8 జట్లు ఆడుతున్నాయి, వీటిని నాలుగు జట్ల చొప్పున 2 గ్రూపులుగా విభజించారు. ప్రతి జట్టు తమ గ్రూప్‌లోని 3 జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడాల్సి వస్తుంది. గ్రూప్ నుంచి రెండు జట్లు సూపర్ 4కు అర్హత సాధిస్తాయి. సూపర్ 4లో ప్రతి జట్టు ఇతర 3 జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. ఒకవేళ భారత్, పాక్ సూపర్ 4కి చేరుకుంటే.. మరోసారి దాయాదులు తలపడతాయి. ఆసియా కప్‌లో ఇండియా మొత్తం 6 మ్యాచ్‌లు ఆడుతుంది. ఫైనల్‌కు చేరుకుంటే, కనుక మొత్తం 7 మ్యాచ్‌లు అవుతాయి. సెప్టెంబర్ 14న భారత్, పాక్ మధ్య ఒక మ్యాచ్ ఖచ్చితంగా ఉంది. గ్రూప్ %ూ% నుంచి భారత్, పాకిస్తాన్ సూపర్ 4కి వెళ్లే అవకాశం ఉంది, ఆ మ్యాచ్ తేదీ గ్రూప్ దశ ముగిసిన తర్వాత నిర్ణయిస్తారు. ఒకవేళ భారత్, పాకిస్తాన్ జట్లు ఫైనల్‌కు చేరుకుంటే, ఆసియా కప్‌లో భారత్, పాక్ మధ్య మొత్తం 3 మ్యాచ్‌లు జరుగుతాయి. 28వ తేదీన ఆసియా కప్ ముగిసిన తర్వాత, టీమ్ ఇండియా వెస్టిండీస్‌తో 2 టెస్ట్ మ్యాచ్‌లు ఆడనుంది. దీని తరువాత, ఆస్ట్రేలియా పర్యటనలో 3 వన్డేలు మరియు 5 టీ20 మ్యాచ్‌ల సిరీస్ ఆడబడుతుంది. ఇక్కడ విరాట్ కోహ్లీ మరియు రోహిత్ శర్మ తిరిగి వస్తున్నారు, వీరు ఇప్పుడు %ాణ×% ఫార్మాట్‌లో మాత్రమే ఆడుతున్నారు. దీని తరువాత భారత్-దక్షిణాఫ్రికా టెస్ట్, వన్డే మరియు టీ20 సిరీస్ ఉంటుంది. భారత మహిళల జట్టు సెప్టెంబర్‌లో ఆస్ట్రేలియాతో 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడనుంది. ఆ తర్వాత ఇంగ్లాండ్, న్యూజిలాండ్‌తో 2 వార్మప్ మ్యాచ్‌లు ఆడనుంది. భారతదేశంలో జరగనున్న ప్రపంచ కప్‌లో టీమిండియా తొలి మ్యాచ్ సెప్టెంబర్ 30న శ్రీలంకతో ఉంది.

# ఆసీస్‌పై సౌతాఫ్రికా ఘన విజయం!



ఆస్ట్రేలియా పర్యటనలో ఎట్టకేలకు సౌతాఫ్రికా తొలి విజయాన్నందుకుంది. మూడు టీ20ల సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్‌లో ఓడిన సఫారీ టీమ్.. ఆ పరాజయం నుంచి త్వరగానే తేరుకుంది. మంగళవారం ఆతిథ్య ఆస్ట్రేలియాతో జరిగిన రెండో టీ20లో 53 పరుగుల తేడాతో గెలుపొందింది. జూనియర్ ఏబీడీ, డెవాల్డ్ బ్రెవిస్ విధ్వంసకర శతకంతో సౌతాఫ్రికా విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ గెలుపుతో మూడు టీ20ల సిరీస్ 1-1తో సమంగా నిలిచింది. సిరీస్ డిసైడర్ అయిన మూడో టీ20 శనివారం జరగనుంది.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 218 పరుగుల భారీ స్కోర్ చేసింది. డెవాల్డ్ బ్రెవిస్ (56 బంతుల్లో 12 ఫోర్లు, 8 సిక్సర్లతో 125 నాటౌట్) అజేయ శతకంతో చెలరేగాడు. అతనికి తోడుగా ట్రిస్టన్ స్టబ్స్(22 బంతుల్లో 3 ఫోర్లతో 31) రాణించాడు. ఆస్ట్రేలియా బౌలరర్లలో గ్లేన్ మ్యాక్స్‌వెల్(2/44), బెన్ ద్వార్షుయిస్(2/24) రెండేసి వికెట్లు తీయగా.. జోష్ హాజెల్ వుడ్, ఆడమ్ జంపా చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం ఆస్ట్రేలియా 17.4 ఓవర్లలో 165 పరుగులకే కుప్పకూలి ఓటమిపాలైంది. మరోసారి టీమ్ డెవిడ్(24 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో 50) హాఫ్ సెంచరీతో రాణించగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. కెప్టెన్ మిచెల్ మార్ష్(13 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 22), అలెక్స్ క్యారీ(18 బంతుల్లో 3 ఫోర్లతో 26) చెప్పుకోదగ్గ స్కోర్లు చేశారు. సౌతాఫ్రికా బౌలర్లలో క్వెనా మఫకా(3/57), కోర్బిన్ బోచ్(3/20) మూడేసి వికెట్లు తీయగా.. మార్క్‌రమ్, పీటర్ రబడా తలో వికెట్ తీసారు.

# నెంబర్ 3లో అభిమన్యు ఈశ్వరన్‌ను ఆడించాలి

**• టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ**

ఇంగ్లండ్ పర్యటనను టీమిండియా విజయంతో ముగించింది. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో అసాధారణ ప్రదర్శన కనబర్చిన టీమిండియా 2-2తో సిరీస్‌ను సమం చేసుకుంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, అశ్విన్ రిటైర్మెంట్ అనంతరం బరిలోకి దిగిన తొలి సిరీస్‌లోనే టీమిండియా అద్వితీయమైన ప్రదర్శన చేసింది. నయా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తన శకాన్ని ఘనంగా ప్రారంభించాడు. ఈ సిరీస్‌లో టీమిండియా అన్ని విభాగాల్లో రాణించింది. కానీ నెంబర్ 3 స్థానం నుంచి మాత్రం ఆశించిన పరుగులు రాలేదు. ఈ స్థానంలో ఆడించిన కరుణ్ నాయర్, సాయి సుదర్శన్‌లు ఒక్కో హాఫ్ సెంచరీ మాత్రమే నమోదు చేశారు. దాంతో శ్రేయస్ అయ్యర్‌ను ఈ స్థానంలో ఆడించాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. కానీ టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ మాత్రం అభిమన్యు ఈశ్వరన్‌ను ఈ స్థానంలో ఆడించాలని సూచించాడు. ఇంగ్లండ్ పర్యటనలో అతనికి ఒక్క మ్యాచ్‌లో అవకాశం దక్కలేదు. అంతకుముందు ఆస్ట్రేలియాతో జరిగిన ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో కూడా అతను బెంచ్‌కే పరిమితమయ్యాడు. దాంతో అతను ఇప్పటి వరకు



అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేయలేదు. ఈ క్రమంలోనే మూడో స్థానంలో అభిమన్యు ఈశ్వరన్‌కు ఒక అవకాశం ఇవ్వాలని గంగూలీ సూచించాడు. ఇంగ్లండ్ పర్యటనలో టీమిండియాకు లోటుగా కనిపించిన స్థానం ఇది మాత్రమేనని చెప్పాడు. ‘అభిమన్యు ఈశ్వరన్‌కు ఇంకా చాలా వయసు ఉంది. అతనికి అవకాశం వస్తుందని నేను నమ్ముతున్నాను. యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, రిషభ్ పంత్, రవీంద్ర జడేజా పరుగులు రాబట్టారు. కానీ నెంబర్ 3 బ్యాటర్ మాత్రం రాణించలేకపోయాడు. ఇంగ్లండ్ పర్యటనలో ఇదే లోటుగా కనిపించింది. బహుషా ఈ స్థానంలో అభిమన్యు ఈశ్వరన్‌ను ప్రయత్నించవచ్చు.’అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు.తన కొడుకు అరంగేట్రంపై గంభీర్ హామీ ఇచ్చాడని అభిమన్యు ఈశ్వరన్ తండ్రి రంగనాథన్ ఈశ్వరన్ తెలిపాడు. ‘నా కుమారుడితో గంభీర్ మాట్లాడాడు. సరైన దారిలో ఉన్నావని, తప్పకుండా ఆడే అవకాశం వస్తుందని భరోసా ఇచ్చాడు. కేవలం ఒకటి, రెండు మ్యాచ్‌లకే బయటకు పంపించే వ్యక్తిని కాదని గంభీర్ మా అబ్బాయికి చెప్పాడు. గంభీర్ చెప్పిన విషయాలను అభిమన్యు నాతో చెప్పాడు. భవిష్యత్తులో టీమిండియాకు మరింత కాలం ఆడేలా కోచింగ్ విభాగం అండగా నిలుస్తుందని ఆ మాటలను బట్టి అర్థమైంది. గత నాలుగేళ్లుగా నా కుమారుడు అవకాశం కోసం ఎదురు చూస్తున్నాడు.’అని రంగనాథన్ తెలిపారు.

# కెప్టెన్ అంటే శుభ్‌మన్‌లా ఉండాలి

**• గిల్‌పై సునీల్ గవాస్కర్ ప్రశంసల జల్లు**

టీమిండియా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌పై దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ ప్రశంసల జల్లు కురిపించాడు. ప్రతిష్టాత్మక దేశవాళీ క్రికెట్ టోర్నీ దులీప్ ట్రోఫీలో శుభ్‌మన్ గిల్ పాల్గొననుండటం గొప్ప విషయమని కొనియాడాడు. ఇది భారత క్రికెట్‌కు శుభపరిణామమని చెప్పిన లిటిల్ మాస్టర్.. యువ క్రికెటర్లకు మంచి సంకేతాలను ఇస్తుందని పేర్కొన్నాడు. కెప్టెన్ అంటే ఇలా ఉండాలని శుభ్‌మన్ గిల్ చాటి చెప్పాడని మెచ్చుకున్నాడు.అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లు లేనప్పుడు భారత ఆటగాళ్లు దేశవాళీ క్రికెట్ ఆడాటాన్ని బీసీసీఐ తప్పనిసరి చేసిన విషయం తెలిసిందే. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియా చేతిలో టీమిండియా 3-1 తేడాతో ఓడిన తర్వాత బీసీసీఐ ఈ నిబంధనను తీసుకొచ్చింది. దాంతోనే విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ దాదాపు దశాబ్దం తర్వాత రంజీట్రోఫీ ఆడారు. శుభ్‌మన్ గిల్ కూడా దులీప్ ట్రోఫీలో బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యాడు. అతను నార్త్ జోన్ జట్టును నడిపించనున్నాడు.తాజాగా ఈ విషయంపై స్పందించిన గవాస్కర్.. గిల్ నిర్ణయాన్ని ప్రశంసించాడు. ‘దులీప్ ట్రోఫీలో శుభ్‌మన్ గిల్ పాల్గొననుండటం మంచి నిర్ణయం. బంగ్లాదేశ్ పర్యటన మరుసటి ఏడాదికి వాయిదా పడింది. అలాగే శ్రీలంకతో కూడా ఎలాంటి సిరీస్ లేదు. ఈ నేపథ్యంలోనే బీసీసీఐ.. దేశవాళీ క్రికెట్‌కు ప్రాధాన్యమిచ్చింది. దాంతో టీమిండియా టాప్ ఆటగాళ్లంతా దులీప్ ట్రోఫీ ఆడనున్నారు. శుభ్‌మన్ గిల్ నార్త్ జోన్‌కు సారథ్యం వహించనున్నాడు. ఈ టోర్నీకి అందుబాటులో ఉండి, ఇతర ఆటగాళ్లకు శుభ్‌మన్ గిల్ ఆదర్శంగా నిలుస్తున్నాడు. అయితే ఇంగ్లండ్ సిరీస్‌లో పాల్గొన్న టీమిండియా ఫాస్ట్ బౌలర్లు దులీప్ ట్రోఫీకి దూరంగా ఉండటం మంచి నిర్ణయమే.’అని సునీల్ గవాస్కర్ చెప్పుకొచ్చాడు.

# విదేశాల్లో స్పిరిట్ తొలి షెడ్యూల్




## కేరళ కుట్టిగా జాన్వీ పరమ్ సుందరి

సిద్ధార్థ్ మల్హోత్రా , జాన్వీ కపూర్ జంటగా తెరకెక్కిన సినిమా 'పరమ్ సుందరి' తుషార్ జలోటా దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈ నెల 29న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను మంగళవారం విడుదల చేశారు. ఇందులో.. సౌత్ ఇండియన్ టాప్ హీరోలు రజనీకాంత్, మోహన్‌లాల్, అల్లు అర్జున్‌లాంటి వారిని ఇమిటేట్ చేసి జాన్వీ అలరించారు. కేరళ అమ్మాయిగా జాన్వీ, ఢిల్లీ అబ్బాయిగా సిద్ధార్థ్ సందడి చేశారు.

కథానాయకుడు ప్రభాస్.. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కలయికలో 'స్పిరిట్' పేరుతో బహుభాషా చిత్రం రూపొందనున్న సంగతి తెలిసిందే. ప్రణయ్ రెడ్డి వంగా, భూషణ్ కుమార్, క్రిషన్ కుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. త్రిప్తి దిమ్రి కథానాయిక. ఈ సినిమా సెప్టెంబరు నెలాఖరున పూజా కార్యక్రమాలతో ప్రారంభం కానుంది. అయితే తొలి షెడ్యూల్ మాత్రం విదేశాల్లో మొదలు కానుందని సమాచారం. దీనికోసం సందీప్ ఇప్పటికే మెక్సికో, ఇండోనేషియా, మలేషియా, బ్యాంకాక్ తదితర దేశాల్లో లొకేషన్లు రెక్కీ చేసి పెట్టుకున్నారు. సినిమాలోని కీలక షెడ్యూల్స్‌ను అక్కడే ప్లాన్ చేస్తున్నట్లు- తెలిసింది. ప్రభాస్ నవంబరు నాటికి సెట్లోకి అడుగు పెట్టే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఆయన ఈ భారీ యాక్షన్ ఎంటర్-టైనర్‌లో శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనువిందు చేయనున్నారు. సంగీత దర్శకుడు హర్ష వర్ధన్ రామేశ్వర్ ఈ చిత్ర పాటల్ని ఇప్పటికే సిద్ధం చేసినట్లు- తెలిసింది.




## సతీలీలావతి చిత్రం పెళ్లిపాట విడుదల

లావణ్య త్రిపాఠి, దేవ్ మోహన్ ప్రధానపాత్రల్లో రానున్న చిత్రం 'సతీ లీలావతి'కి తాతినేని సత్య దర్శకత్వం వహించారు. తాజాగా ఈ సినిమా నుంచి పెళ్లిపాటను టీమ్ విడుదల చేసింది. 'ఓరి పిల్లా..చిత్తూరు పిల్లా..' అంటూ సాగే ఈ పాటకు వనమాలి లిరిక్స్ అందించగా.. నూతన్ మోహన్, కృష్ణ తేజస్వీ ఆలపించారు. మిక్కీ జే మేయర్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. త్వరలోనే దీని విడుదల తేదీని ప్రకటించనున్నారు.




## రావు బహద్దూర్‌గా సత్యదేవ్

'కేరాఫ్ కంచరపాలెం' ,'ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య' వంటి చిత్రాలతో స్టార్ డైరెక్టర్‌గా గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు వెంకటేశ్ మహా చాలా రోజుల తర్వాత తన కొత్త సినిమాను ప్రారంభించాడు. వెంకటేశ్ మహా దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం రావుబహదూర్. ఈ సినిమాలో సత్యదేవ్ కథానాయకుడిగా నటించబోతున్నాడు. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ -టైటిల్‌తో పాటు- ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. ఇందులో సత్యదేవ్ రావు బహదుర్ అనే జమిందార్ పాత్రలో కనిపించబోతున్నట్లు- తెలుస్తుంది. జీఎంబీ, శ్రీచక్ర ఎంటర్-టైనమెంట్స్ బ్యానర్‌లపై అనురాగ్ రెడ్డి, చింత గోపాలకృష్ణ రెడ్డి, శరత్ చంద్ర నిర్మించబోతున్నారు. ఈ ఫస్ట్ లుక్ చూస్తుంటే.. సత్యదేవ్ వృద్ధుడి పాత్రలో ఉండగా.. అతడి చుట్టు- చిన్నపిల్లలు ఉండడం చూడవచ్చు. ఈ సినిమాను వచ్చే ఏడాది సమ్మర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు- చిత్రబృందం ప్రకటించింది.




## అనుపమ హాట్ కామెంట్స్.. టార్గెట్ ఎవరు..?



అందాల భామ అనుపమ పరమేశ్వరన్ స్టార్ హీరోయిన్ మెటీరియల్ అయినా కూడా ఎందుకో ఇంకా వెనకపడే ఉంది. బహుశా ఆమె వ్యక్తపరిచే అభిప్రాయాల వల్ల ఆమెకు అవకాశాలు రావట్లేదా అన్న డౌట్ వస్తుంది. ఎందుకంటే లేటెస్ట్ గా పరదా సినిమా ప్రమోషనల్ ఇంటర్వ్యూ లో అనుపమ సినిమాకు తాను 7 గంటలకు వస్తే రెండున్నర గంటల తర్వాత అంటే 9:30 గంటలకు షాట్ రెడీ అంటారు. అలా రెండున్నర గంటల టైం ఎందుకు వేస్ట్ అని తను అడిగితే మాత్రం ఈ అమ్మాయికి యాటిట్యూడ్ ఎక్కువ అనేస్తారు. హీరోయిన్ కాకుండా వేరే వాళ్లు చేస్తే.. నేను కూడా సినిమా గురించే ఆలోచిస్తాను కదా.. ఈ రెండున్నర గంటల టైం లో సినిమాకు సంబందించిన థింగ్స్ ఎన్నో చేయొచ్చు. కో యాక్టర్ కోసం అన్ని గంటల టైం ఎందుకు వెయిట్ చేయాలి. ఇదే హీరోయిన్ కాకుండా వేరే వాళ్లు చేస్తే ఇలానే రియాక్ట్ అవుతారా వాళ్ల వెనకాలే కదా మాట్లాడేది. మరి హీరోయిన్స్ తో ఎందుకు వెంటనే ఆన్సర్ ఇస్తారంటూ అంటుంది అనుపమ పరమేశ్వరన్. తాను చేసిన కొన్ని సినిమాల షూటింగ్స్ లో తన అనుభవాలను చెబుతూ ఇలా రెండున్నర గంటలు హీరోయిన్ సెట్ లో వెయిట్ చేయాలంటూ చెప్పుకొచ్చింది. అనుపమ పరమేశ్వరన్ ఇలా అడగడంలో తప్పులేదు కానీ సినిమా అంతే సమిష్టి కృషి. ఒకరిద్దరు కాస్త టైం అడ్జెస్ట్ చేసుకోక తప్పదు. ప్రతిసారి అలా జరిగితే కష్టమే కానీ ఏదో ఒకరోజు అలా రెండు మూడు గంటలు అనుకోకుండా వెయిట్ చేయాల్సి రావడం సినిమా షూటింగ్స్ లో కామనే. అనుపమ చెప్పిన ఈ పాయింట్ బహుశా అందరి హీరోయిన్స్ సపోర్ట్ చేసే ఛాన్స్ ఉంటుంది. కానీ ఎవరు కావాలని హీరోయిన్ ని ఇబ్బంది పెట్టాలని ఉండదు. ఐతే ఎవరైతే అలా చేస్తున్నారో వాళ్ల గురించి కచ్చితంగా హీరోయిన్స్ ఇలా ఇన్ డైరెక్ట్ గా కాకుండా డైరెక్ట్ ఎటాక్ కి సిద్ధమయ్యే రోజు కూడా వస్తుంది. ప్రవీణ్ కంద్రేగుల డైరెక్షన్ లో.. ఇక అనుపమ పరమేశ్వరన్ సినిమాల విషయానికి వస్తే ప్రెజంట్ పరదాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది అనుపమ. ఈ సినిమా మీద అమ్మడు చాలా హోప్స్ పెట్టుకుంది. ప్రవీణ్ కంద్రేగుల డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమాలో సంగీత, దర్శన రాజేంద్రన్ కూడా ఇంపార్టెంట్ రోల్స్ లో నటించారు. అనుపమ లీడ్ రోల్ లో నటించిన సినిమా అవ్వడం వల్ల ఈ సినిమా బాధ్యత అంతా తన మీద వేసుకుంది అమ్మడు. సినిమాకు ఇప్పటికే ప్రమోషన్స్ మొదలు పెట్టగా ఆగష్టు 22న సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తుంది.

## సింగపూర్‌లో రజనీ మేనియా

### కూలీ సినిమా కోసం సెలవు ప్రకటించిన ఓ సంస్థ




తలైవర్ సూపర్ స్టార్ రజనీకాంత్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అతడి సినిమా వస్తుందంటే చాలు వరల్డ్ వైడ్‌గా ఉన్న అతడి అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తుంటారు. అయితే ఆయన నటించిన తాజా చిత్రం 'కూలీ' విడుదల సందర్భంగా సింగపూర్‌లోని ఓ కంపెనీ తమ ఉద్యోగులకు పెయిడ్ హాలిడే ప్రకటించడం ప్రస్తుతం వైరల్‌గా మారింది. కూలీ సినిమా ఆగష్టు 14న విడుదలవుతున్న సందర్భంగా.. సింగపూర్‌లోని ఫార్మర్స్ కన్‌స్ట్రక్షన్స్ పీటీఈ లిమిటెడ్ అనే సంస్థ తమ తమిళ ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా సెలవు మంజూరు చేసింది. అంతేగాకుండా.. సినిమా మొదటి రోజు ఫస్ట్ షో టికెట్లతో పాటు-, ఆహారం, పానీయాల ఖర్చుల కోసం 30 సింగపూర్ డాలర్లను కూడా అందిస్తామని ప్రకటించింది. ఉద్యోగుల సంక్షేమం, ఒత్తిడి నిర్వహణలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు- ఆ సంస్థ వెల్లడించింది. ఈ ప్రకటన ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, భారతదేశంలోని రజినీ అభిమానులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇందులో నాగార్జున, ఆమిర్ ఖాన్, ఉపేంద్ర వంటి దిగ్గజ నటు-లు కీలక పాత్రలు పోషిస్తుండటంతో సినిమాపై హైప్ మరింత పెరిగింది.

------------

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613